

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

12 పేజీలు, శుక్రవారం | డిసెంబర్ 01, 2023 | www.navatelangana.com







కదలని నగర ఓటరు..!



- సెలవు ఇచ్చినా, ప్రత్యేక ఏర్పాట్లు చేసినా మారని పరిస్థితి
- హైదరాబాద్ జిల్లావ్యాప్తంగా 46.56 శాతం పోలింగ్ నమోదు
- అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో స్వల్పంగానే పోలింగ్
- గత ఎన్నికల్లో కంటే తక్కువగా నమోదైన ఓటింగ్ శాతం

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సెలవు ప్రకటించినా, పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినా నగరంలో ఫలితం మాత్రం శూన్యమే అనిపిస్తోంది. రాష్ట్రంలో ఓటర్లు పోలింగ్ బూతులకు తరలి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నా.. హైదరాబాద్ ప్రజలు మాత్రం మారలేదు. ఎప్పటిలాగే నగరవాసులు ఓటు వేసేందుకు కదల్లేదు. ఓటు హక్కు వినియోగంపై అధికారులు పలు విధాల్లో అవగాహన కల్పించినా చివరకు పోలింగ్ తేదీ వచ్చేసరికి నగర ఓటర్లు గడప దాటి బయటకు రావడంలేదు. గత ఎన్నికల్లో అత్యల్పంగా హైదరాబాద్‌లోనే ఓటింగ్ నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ సారి కూడా అదే పరిస్థితి మళ్లీ రిపీట్ కావడం గమనార్హం. అయితే కొందరు ఉదయమే లేచి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నా.. ఓవరాల్‌గా సీన్ మాత్రం మారలేదు. హైదరాబాద్‌లో మధ్యాహ్నం వరకు నమోదైన పోలింగ్ శాతం చూస్తే కేవలం 27.7 శాతం మాత్రమే ఉండగా... సాయంత్రం పోలింగ్ ముగిసే నాటికి అది 46.56 శాతంగా నమోదు కావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది.

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని పలు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమంగా అదే స్థాయిలో కొనసాగింది. మొదటి రెండు గంటల్లో సగటున 5శాతం పోలింగ్ నమోదు కాగా, ఆ తర్వాత రెండు గంటల వ్యవధిలో మరో పది శాతం, అ తర్వాత మరో రెండు గంటల్లో 12 శాతం నమోదైంది. అటు నుంచి ప్రతి రెండు గంటలకు వరుసగా పది శాతం చొప్పున ఓటింగ్ పెరుగుతూ వచ్చింది. మొత్తం మీద గత పర్యాయం కంటే పోలింగ్ తక్కువగా నమోదైంది. నగరంలోని అన్ని నియోజవర్గాలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. ఇక పాతబస్తీ ఓటర్లు సైతం ఇదే రీతిలో స్పందించడం గమనార్హం.

మారని పాతబస్తీ ఓటర్లు

పాతబస్తీ ఓటర్ల తీరులోనూ మార్పు రావడం లేదు. ప్రతిసారి పోలింగ్ శాతం దారుణంగా దిగజారుతోంది. వాస్తవంగా నగరంలోని మిగిలిన చోట్ల పోలింగ్ ఓ ఎత్తయితే పాతబస్తీలో ఓటింగ్ మరో ఎత్తు. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి కనబర్చరు. గత రెండు పర్యాయాల పోలింగ్ పరిశీలిస్తే మొత్తం ఓటర్లలో సగం మంది కూడా పోలింగ్‌లో పాల్గొనకపోవడం ఇందుకు నిదర్శనం. ప్రతిసారి ఎన్నికల యంత్రాంగం ఓటరు చైతన్య కార్యక్రమాలు చేపడతున్నా.. పరిస్థితిలో ఏమాత్రం మార్పు కనిపించడంలేదు. ఇండ్లలో నుంచి బయటికి వచ్చి ఓటేసేందుకు పెద్దగా ఆసక్తిని కనబర్చని పరిస్థితి నెలకొంది. పాతబస్తీ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఫలితాలు ఒకే విధంగా ఉంటాయి. రాజకీయ పార్టీ ఏదైనా కానీ, ప్రచార మాధ్యమాలు, మరేదైనా కానీ.. పాతబస్తీ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో గెలిచేది ఒకే పార్టీ అన్నది ఘంటా పథంగా చెబుతుంటాయి. ఇదే ఓటింగ్ తగ్గడానికి కారణంగా కనిపిస్తోంది. పెద్దగా పోటీ ఉండదు కాబట్టి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించేందుకు పెద్దగా ఆసక్తి కనబర్చరు. గత నాలుగు దశాబ్దాలుగా పోలింగ్ మరింత దిగజారుతోంది. ▸ మిగతా 9 లో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో

పోలింగ్ ప్రశాంతం



- అత్యధికంగా మేడ్చల్, అత్యల్పంగా కూకట్‌పల్లిలో..
- మల్లాపూర్‌లో గంటపాటు మొరాయించిన ఈవీఎంలు
- మల్కాజిగిరిలో స్వల్ప ఉద్రిక్తత
- సాయంత్రం 5 గంటల వరకు 49.25శాతం పోలింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అత్యధికంగా మేడ్చల్ నియోజకవర్గంలో పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా కూకట్‌పల్లిలో నమోదైంది. ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్‌లోని 185 పోలింగ్ బూత్‌లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్‌ను నిలిపేశారు. గంట తర్వాత తిరిగి ప్రారంభమైంది. మల్కాజిగిరి నియోజకవర్గంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. జిల్లా వ్యాప్తంగా సాయంత్రం 5 గంటల వరకు 49.25శాతం పోలింగ్ నమోదైంది.

సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్‌శాతం

నియోజకవర్గం	పోలింగ్ శాతం
మేడ్చల్	54.62
మల్కాజిగిరి	46.8
కుత్బుల్లాపూర్	52.8
కూకట్‌పల్లి	42.6
ఉప్పల్	46.2

ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ దంపతులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్-13లోని తెలంగాణ రాష్ట్ర నీటి వనరుల అభివృద్ధి సంస్థలో ఏర్పాటుచేసిన 222 నంబర్ పోలింగ్ కేంద్రంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. భార్య మాధవితో కలిసి ఆయన ఓటు వేశారు.



స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎంల తరలింపు

- జిల్లా డిప్యూటీ డీఈవో, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంలను స్వీకరించి భద్రపరిచే కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం నాంపల్లి, కార్వాన్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, యాకుత్‌పూరా, అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన డీఆర్సీలను సందర్శించి అక్కడ ఈవీఎంల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు, ప్రత్యేక అధికారులతో మాట్లాడుతూ ఈవీఎంలు సేకరించి వాటిని చాలా జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. ఈవీఎంల స్వీకరణకు ▸ మిగతా 2 లో





2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని 5 శాసనసభ నియోజకవర్గాల్లో కొనసాగుతున్న పోలింగ్, ఓటింగ్ సరళిని కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గల కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షిస్తున్న జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.కె.జైన్, పూర్వాగార్గ్, అమన్ మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ నవతెలంగాణ-సిటీబ్యూరో

స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎంల తరలింపు

(మొదటి పేజీ తరువాయి)

సెక్టార్‌ల వారిగా కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా అధికారులను పిలిచి వారి దగ్గర నుంచి ఈవీఎంలను, ఇతర సామాగ్రిని తనిఖీ చేసి స్ట్రాంగ్ రూములలో భద్రపరచాలన్నారు. ఈవీఎంలు ఎలా స్వీకరించాలనే విషయంపై అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సూచనలు అనుసరిస్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరగా పూర్తవుతుందన్నారు. లంగర్ హౌస్ లోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన 13 పోలింగ్ కేంద్రాలను సందర్శించి.. అక్కడి పోలింగ్‌ని పరిశీ లించారు.



ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, ప్రత్యే క అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



ముషీరాబాద్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సతీ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ముఠా జై సింహ

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ జేవి హై స్కూల్ వద్ద పోలింగ్ స్టేషన్ లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

నవతెలంగాణ-ముషీరాబాద్



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ తాళ్లబస్తీలో తన ఓటు హక్కు వినియోగించుకున్న సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి ఎం దశరథ్.

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్‌లోని పోలింగ్ బూత్ సెంటర్ లో ఓటు హక్కు వినియోగించుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్



తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ లోని అభ్యుదయ హై స్కూల్ ఓటు హక్కు వినియోగించుకున్న స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును యువత పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్



మహబూబ్ గంజ్ అగర్వాల్ భవన్ పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న గోషామహల్ నియోజకవర్గం ప్రజా ఏక్తా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బోనాల శ్రీనివాస్ తదితరులు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ నాయకులు సోను దంపతులు

నవతెలంగాణ-అంబర్‌పేట



పిల్ ఖానా హజారి భవన్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నందకిషోర్ వ్యాస్ తదితరులు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



ఓటు హక్కు వినియోగించుకున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్టీవెన్ సన్ రూబీ దంపతులు

నవతెలంగాణ-అంబర్‌పేట



ఓటు హక్కు వినియోగించుకున్న గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మొగిలి సునీతారావు తదితరులు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఓటేసిన పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ గురువారం సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ ఇస్లామియా స్కూల్‌లో తన కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును వివేకంతో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే సికింద్రాబాద్ పరిధిలో వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు ఆరా తీశారు.కార్యకర్తలతో ముచ్చటిస్తూ పోలింగ్ సాగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. పోలింగ్ సరళి పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ఓటర్లు తమనే అనుకూలించారని, మంచి ఆధిక్యతతో విజయం సాధించడం ఖాయమని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

గెలుపు నాదే : సంతోష్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్ కుమార్ గురువారం అడ్డగుట్ట డివిజన్ పరిధిలో తుకారం గేట్ ఎంసీహెచ్ క్వార్టర్స్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కును ఆయన సతీమణి మాజీ కార్పోరేటర్ ఉమాదేవి, కుమారుడు సజన్, కుటుంబ సభ్యులతో కలసి వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో తాను గెలుస్తా అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు, ఓటర్స్ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కి పట్టం కట్టారని 6 గ్యారెంటీలు గొప్పగా కలసి వచ్చాయన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లకు తన గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ఆదం కుటుంబ సానుభూతిపరులకు కతజ్ఞతలు చెప్పారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



నవతెలంగాణ-ఓయూ

నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చైర్మెన్ మనోరమ్మలు గురువారం సికింద్రాబాద్ తార్నాక డివిజన్ సెంటెన్స్ స్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. నగర డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఓటు ద్వారా సరైన నాయకున్ని ప్రజలు ఎన్నుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటు వేయడానికి తమ తమ సంబంధిత ఓటింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఓటు హక్కును వినియోగించుకున్న అభ్యర్థులు

నవతెలంగాణ-కంటోన్మెంట్



బరిలో ఉన్న కంటోన్మెంట్ అభ్యర్థులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత కుటుంబ సమేతంగా పికెట్ గాంధీ హై స్కూల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆమె తల్లి గీత, సోదరి నివేదిత నమ్రత తో కలిసి ఓటు వేశారు. అలాగే బీజేపీ అభ్యర్థి శ్రీ గణేష్ నెహ్రూ బాప్టిస్ట్ చర్చ్ స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ కుటుంబ సమేతంగా మహేంద్ర హిల్స్ లోని ఆక్సిలం పాఠశాలలో ఓటు వేశారు.



నవతెలంగాణ-బేగంపేట

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఉదయ నగర్ కాలనీ బంజారాహిల్స్ (బూత్ నెం.214)లో తన ఓటు హక్కును వినియోగించుకున్న సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు.

కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి



నవతెలంగాణ-బేగంపేట్

వెస్ట్‌మారేడ్‌పల్లిలోని కస్తూర్బా మహిళా కళాశాలలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫస్ట్ టైం చాలా ఎక్కువ సంఖ్యలో ప్రజలు పోలింగ్‌లో పాల్గొంటున్నారన్నారు. పబ్లిక్‌కు అభినందనలు తెలిపారు. ప్రజా సౌమ్యం దేశంలో ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి. ఇప్పుడున్న అభివృద్ధినే కోరుకోవాలి... మనకు మంచి చేసే నాయకులను ఎంచుకోవాలి అని మంత్రి అన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న మధుకర్ నాయక్

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు సీఈవో నియోజకవర్గ ఎన్నికల అధికారి మధుకర్ నాయక్ పోలింగ్‌స్టేషన్ 74 తన ఓటు హక్కును వినియోగిం చుకున్నారు.

అనంతరం మాట్లాడుతూ విధులు నిర్వహిస్తూనే తన ఓటు హక్కును వినియోగించుకున్నానని తెలిపారు.



ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు



నవతెలంగాణ-బంజారా హిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలో రాజకీయ నాయకులు, ప్రముఖులు నివాసముండే ప్రాంతాలు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, సోమాజిగూడ, ఖైరతాబాద్‌లలో ఓటు హక్కును వినియోగిం చుకుని నూతనంగా ఓటు హక్కు వినియోగించుకునే వారికి సందేశాన్ని ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్, కుటుంబ సభ్యులతో కలిసి బూత్ నంబర్ 140 ఓల్డ్ వెంకటేశ్వర కాలనీలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కంటోన్మెంట్‌లో 47.5 శాతం పోలింగ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది మొత్తం 47.5 శాతం పోలింగ్ నమోదైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఎలక్షన్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి పోలింగ్ నిర్వహించారు. కాగా 240 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో 49 శాతం కాగా ఈసారి 47.5 పోలింగ్ అయింది.

ఓటేసిన ఆర్ఎల్ఆర్

నవతెలంగాణ-ఓయూ

శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8లో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | డిసెంబర్ 01, 2023 | www.navatelangana.com

ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

కార్పొరేటర్ సామల హేమ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు .

అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని పేర్కొన్నారు.

గతం కంటే తగ్గిన ఓటింగ్

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 26 శాతం గా పోలింగ్ మందకొడిగా నడిచింది. నియోజకవర్గ పరిధిలో రెండుచోట్ల ఈవీఎం మొరాయించడంతో అక్కడ రాత్రి పూట 8 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ నడిపారని తెలిసింది. బస్తీలు, కాలనీలు ఓటింగ్‌లో పాల్గొన్నా అపార్ట్మెంట్ వాసులు అంతగా ఓటింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలేదు. దీంతో గత ఎన్నికల్లో 53 శాతం నమోదు ప్రస్తుతం సుమారు 6 గంటల వరకు 45.02 శాతం ఓటింగ్ నమోదైంది. ఏసీపీ జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు పద్మారావు, సంతోష్ కుమార్,సరంగాపాని లు





బూత్ ల వద్ద పర్యటించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. 18 ఏండ్ల యువకుల నుంచి 80 సంవత్సరాల వృద్ధుల వరకు ఓటింగ్ లో పాల్గొన్నారు. మరితగ్గిన ఓటింగ్ శాతం ఏ అభ్యర్థి లాభనష్టం కలిగించేనో వారి గెలుపు ఓటములపై తీవ్రమైన ప్రభావం చూపనున్నదో వేచి చూడాల్సిందే. తార్నాకలో డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి,అడ్డగుట్ట అదం సంతోష్ కుమార్, బౌద్ధ నగర్ లో సరంగాపాని లు, తార్నాక లో ప్రో. కొందండరాం, ప్రో.కంచె ఐలయ్య, ప్రో.గాలి వినోద్ కుమార్, ప్రో.శ్రీరాం వెంకటేష్ లు ఓటుహక్కు వినియోగించుకున్నరు.

అధికారుల లోపాలే కారణమా ?

ఇక సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారులు రాత్రి వరకు పోలింగ్ నిర్వహణతోపాటుగా అంతకుముందు నియోజకవర్గ పరిధిలో పోలింగ్ స్లీప్స్ పంపిణీలో మొక్కుబడిగా పంపిణీ చేయడం, కొందరి ఓట్లు చివరి నిమిషంలో గల్లంతు కావడం కూడా గతంలో కంటే ఓటింగ్ తగ్గిందని ఆరోపణలు వస్తున్నాయి. కొందరు బూత్ ల వద్దకు వెళ్లి ఓట్లు లేకపోవడంతో అక్కడ అధికా రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక పోలింగ్ ఆఫీసర్స్, ఉద్యోగులకు, సిబ్బందికి,ఉద్యోగులకు నాణ్యత లేని ఆహారం, స్నాక్స్ ఇచ్చారని వారు సన్నిహితుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతిష్టాత్మక భద్రత

ఇక అర్ధరాత్రి వరకు ఓయూలోని డీఆర్సీ కార్యాలయంలో అభ్యర్థుల సమక్షంలో ఈవిఎం లు, భద్రపరిచారు.అక్కడ పూర్తిస్థాయిలో సీసీ కెమెరాల పర్యవేక్షణ తో పాటుగా కేంద్ర బలగాల రక్షణగా ఉన్నాయి.



ఓటు వేసిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

శామిర్‌పేట మండలం అంతాయిపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 171 పోలింగ్ కేంద్రంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం శామిర్‌పేట తూంటకుంట మున్సిపాల్టీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 169 పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ 8 పోలింగ్ బూత్‌లలో ఏర్పాటు చేసిన వసతుల గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.



ఓటు వేసిన రామచంద్రరావు

నవతెలంగాణ-ఓయూ

మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి నారపరాజు. రామచంద్రరావు గురువారం తార్నాకలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటేసిన సెలబ్రిటీలు

నవతెలంగాణ-బంజారా హిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్‌లో సినీ ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుని ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నటులు చిరంజీవి, నాగార్జున, మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, రవి తేజ,నాని,విజయ దేవరకొండ,విజయ శాంతి,తరుణ్‌తో పాటు ప్రముఖ దర్శకుడు సుకుమార్, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సంగీత రెడ్డి, షర్మిల తదితరులు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు.





















నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | డిసెంబర్ 01, 2023 | www.navatelangana.com

ఓటు హక్కును వినియోగించుకోవాలి

▸ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ఏ.ఎన్. కాన్సెప్ట్ స్కూల్‌లో గురువారం 130 సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, కార్పొరేటర్ తనయుడు సోమశేఖర్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ ఏర్పాటులో కుల, మత, వర్గాల కతీతంగా ప్రతి ఒక్కరికి అందే రాజ్యాంగపరమైన హక్కు ఓటు అని అన్నారు. కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోకించుకోవలని కోరారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన సైబరాబాద్ సీపీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం సైబరాబాద్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. మాదాపూర్ జోన్ , బాలానగర్ జోన్‌లో కేపీహెచ్‌బీ కాలనీలోని మలేషియన్ టౌన్ షిప్లో ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాన్ని, కుత్బుల్లాపూర్ జెడ్‌పీహెచ్‌ఎస్, నిజాంపేట్‌లోని జెడ్‌పీహెచ్‌ఎస్, నానక్ రాంగూడ ఎంపీపీఎస్, గౌలిదొడ్డి ఎంపీపీఎస్, హఫీజ్ పేట్‌లోని న్యూ ఆదిత్యా నగర్‌లో ఉన్న హెూలీ హై స్కూల్, గోపన్‌పల్లి తాండలోని ఎంఎంపీఎస్, జగద్గిరిగుట్టలోని సీఎమ్ఆర్ మోడల్ హై స్కూల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ సైబరాబాద్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లోని పబ్లిక్ సెఫ్టీ ఇంట్రాగ్రేటెడ్ ఆర్ఫన్స్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న క్యూఆర్టీ వాహనాలకు అమర్చిన జీఐఎస్ వ్యవస్థ నుంచి రియల్ టైమ్ లొకేషన్ ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డీసీపీ సందీప్, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ మాదాపూర్ శ్రీనివాస్, ఏసీపీ బాలానగర్ గంగారాం, బాచుపల్లి ఇన్ స్పెక్టర్ సుమన్, జీడిమెట్ల ఇన్ స్పెక్టర్ పవన్, గచ్చిబౌలి ఇన్ స్పెక్టర్ జేమ్స్ బాబు, కేపీహెచ్‌బీ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్ ఇన్ స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.

జగద్గిరిగుట్ట: జరుగుతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు, ఆర్మీ సీఆర్పీఎఫ్ బలగాలు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. ఈ మేరకు గురువారం బాలనగర్ జోన్ పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, జగద్గిరిగుట్ట, తదితర పోలింగ్ కేంద్రాలను సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ గంగారాంతోపాటు వివిధ పోలీస్ స్టేషన్ల సీఐలు పరిశీలించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఆయా పోలింగ్ కేంద్రాల నుండి సాయంత్రం అల్వాల్‌లోని స్ట్రాంగ్ రూములకు ఈవీఎంలు పోలీసు బందోబస్తు మధ్య తరలిస్తున్నట్లు వివిధ పోలింగ్ కేంద్రాల ఎన్నికల అధికారులు తెలిపారు.



ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ



▸ మాజీ డీసీసీ అధ్యక్షులు, కె.యం.ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్, సత్ గ్యాన్ హైస్కూల్లో, కుటుంబ సమేతంగా విచ్చేసి, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కె.యం.ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్, కె.యం. ప్రతాప్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సరైన ప్రజాప్రతినిధులను శాసనసభకు పంపినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. తద్వారా సమాజం వేగవంతంగా పురోభివృద్ధి చెందుతుంది. కాబట్టి ఐదేండ్ల భవిష్యత్తును నిర్ణయించేది ఓటు అని అన్నారు. నీతివంతమైన పాలకుడితోనే సమాజ పురోభివృద్ధి సాధ్యమవుతుంది. అన్ని వర్గాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. యువత అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఓటు వేసిన కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



తన మాతృమూర్తి ఆశీర్వాదం తీసుకున్న అనంతరం ఓటు హక్కు వినియోగించుకున్న కూకట్పల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి నియోజకవర్గం శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ పోలింగ్ బూతు నంబర్ 12లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు -2023 పోలింగ్ ప్రారంభమవగా కుత్బుల్లాపూర్ గ్రామంలోని సత్ జ్ఞాన్ హై స్కూల్ పోలింగ్ సెంటర్ నందు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నాను. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ ఏర్పాటులో కుల, మత, వర్గాల కతీతంగా ప్రతి ఒక్కరికి అందే రాజ్యాంగ పరమైన హక్కు ఓటు అని అన్నారు. కావున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోకించుకోవలని కోరారు.

బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్

స్వయంగా తనే బైక్ పై వచ్చి గాజులరామారంలోని తత్వ గ్లోబల్ స్కూల్‌లో ఓటు హక్కును కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ వినియోగించుకున్నారు. గెలుపు పై ధీమా వ్యక్తం చేశారు.

యువత ఆలోచించాలి..

ముఖ్యంగా యువత తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి. సరైన ప్రజాప్రతినిధులు శాసనసభకు వెళితేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. తద్వారా సమాజం వేగవంతంగా పురోభివృద్ధి చెందుతుంది. కాబట్టి ఐదేండ్ల భవిష్యత్తును నిర్ణయించేది ఓటు. నీతివంతమైన పాలకుడితోనే సమాజ పురోభివృద్ధి సాధ్యమవుతుంది. అన్ని వర్గాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. యువత ఓటు వేసే సమయంలో ఆలోచించి వ్యవహరించాలని సూచించారు.



సీటిబ్యూరో: పోలింగ్ నేపథ్యంలో డీఆర్‌సీ సెంటర్ల వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్.



ఓటును వినియోగించుకున్న పార్టీల నేతలు



ఓటు హక్కును వినియోగించుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీ రంగం కుటుంబ సభ్యులు...

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలోని ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. కేపీహెచ్‌బీ డివిజన్‌లోని గీతాంజలి మోడల్ స్కూల్ బూత్ నం 340లో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధి అడ్డగుట్టలోని విజేత జూనియర్ కాలేజ్‌లోని పోలింగ్ కేంద్రంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా కేపీహెచ్‌బీ డివిజన్ 9వ ఫేజ్ మహిళా మండలి బిల్డింగ్‌లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తన ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు మన భవిష్యత్తు నిర్ణయిస్తు ందని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కె.పి.హెచ్.బి సరోజినీ దేవి మహిళామండలి పోలింగ్ బూత్ 312లో బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు...



ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా



ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధం బుల్లెట్ కన్నా గొప్పది

▸ ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రజాస్వామ్యంలో ఓటు అనే ఆయుధం బుల్లెట్ కన్నా గొప్పదని ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భగత్ సింగ్ మార్గ్‌లో గల సాయి విద్యానికేతన్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద నుండి ధనవంతులు వరకు ఒకరికి ఒకే ఓటు అని రాజ్యాంగంలో పొందుపరిచారని స్వార్థ రాజకీయ నాయకులు ఓటును నోటుగా మార్చి ప్రజాస్వామ్యం అభాసు పాలు చేస్తున్నారని భారత ప్రజలు యువజనులు దీన్ని గమనించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు గూడ సాయి ప్రవీణ్ గౌడ్‌లు ఓట్లు వేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శుక్రవారం | డిసెంబర్ 01, 2023 | www.navatelangana.com

కూకట్‌పల్లి నియోజకవర్గంలో 53.96 శాతం పోలింగ్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉదయం స్వల్పంగా పోలింగ్ నమోదయింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ మందకోడిగా మొదలైంది. ఉదయం 11 గంటల వరకు 14.90 శాతం, ఇంటి గంట వరకు 22 శాతం, 3 గంటల వరకు 32.74 శాతం నమోదైంది. నియోజకవర్గంలో పోలింగ్‌లో పాల్గొనేందుకు ప్రజలు పెద్దగా ముందుకు రాకపోవడం తో పోలింగ్ శాతం తగ్గిందని చెప్పవచ్చు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులు మాధవరం కృష్ణారావు, మమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్, టీపీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజక వర్గంలో మొత్తం 4,63,864 ఓట్లు ఉండగా 3 గంటల వరకు కేవలం 32.74 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల వరకు కాస్త పుంజుకుని పోలింగ్ ముగిసేవరకు 53.96 శాతం పోలింగ్ జరిగింది.

రాజ్యాంగం మనకిచ్చిన ప్రాథమిక హక్కు ఓటు



కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాజ్యాంగం మనకిచ్చిన ప్రాథమిక హక్కు ఓటు హక్కు అని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ లో గల శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు తప్పక సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో ఓటు హక్కు విలువ ఎంతో అమూల్యమైందన్నారు. అవినీతి పరిపాలనను మన ఓటుతో పాతరెయ్యొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కొలుకుల జైహింద్, కొలుకుల సత్యనారాయణ, లక్ష్మి కొలుకుల శశికళ, కొలుకుల జ్యోతి, కొలుకుల సాయి నరసింహ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



జగద్గిరిగుట్ట: సమాజంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ అన్నారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం ఓల్డ్ చింతల్‌లోని చంద్రనగర్‌లోగల వివేకానంద హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వ ఏర్పాటులో కుల, మత, వర్గాల కతీతంగా ప్రతి ఒక్కరికి అందే రాజ్యాంగపరమైన హక్కు ఓటు అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



జగద్గిరిగుట్ట: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి మనిషిలో ఒక భాగమని చింతల్ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ రషీదా బేగం అన్నారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని చింతల్ త్రివేణి పాఠశాలలో ఆమె ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు విలువ సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట: రాజ్యాంగం మనకిచ్చిన గొప్ప వరం ఓటు హక్కు అని కుత్బుల్లాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య అన్నారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి ఆదర్శనగర్‌లో గల నవజ్యోతి పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు సమాజంలో చెడును శాసించే గొప్ప ఆయుధం ఓటు హక్కు అన్నారు 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలింగ్‌లో ఉత్సాహం చూపని ఓటర్లు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలో మందకొడిగా కొనసాగిన పోలింగ్ సరళి, గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్‌లో ఓటర్లు ఉత్సాహం కనబరచకపోవడంతో పోలింగ్ శాతం తగ్గినట్టుగా చెప్పవచ్చు. ఉదయం ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు 42.60 శాతం మాత్రమే నమోదు కావడం జరిగింది. కూకట్‌పల్లి నియోజకవర్గం వ్యాప్తంగా మొత్తం 4,63,864 మంది ఓటర్లు ఉండగా సాయంత్రం 5 గంటల వరకు 42.60 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాధవరం కృష్ణారావు మూడవ సారి పోటీలో దిగగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బండి రమేష్, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌లు ప్రధానంగా పోటీలో ఉండటంతో ఈ ఓటింగ్ సరళి ఏ పార్టీ వారికి లాభం, ఏ పార్టీకి నష్టం అనేది ఎన్నికల ఫలితాల రోజున తేలనుంది.

కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్న కొలన్

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డి కుటుంబ సమేతంగా గురువారం బాచుపల్లిలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గలో ఓటు హక్కు వినియోగించుకుని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



మల్కాజిగిరిలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అల్వాల్‌లో ఓటు వేసిన మైనంపల్లి

కాంగ్రెస్ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు, వీణ హనుమంతరావు దంపతులు ప్రభుత్వ ఐటీఐలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటింగ్ సరళి పర్యవేక్షణ

బీజేపీ అభ్యర్థి రామచంద్ర రావు ఓటింగ్ సరళని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున గౌడ్, శేఖర్, సంతోష్ గౌడ్, శ్రీనివాస్ వర్మ, తూప్రాన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి..

అల్వాల్ గౌతమ్ మోడల్ స్కూల్ లో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.



నేరేడ్‌మెట్‌లో కార్పొరేటర్



నేరేడ్‌మెట్ డివిజన్‌లోని డిఫెన్స్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తన ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పకుండా సద్వియోగం చేసుకోవాలన్నారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సీటీబ్యూరో



మాదాపూర్‌లోని కాకతీయ హిల్స్‌లో ఏర్పాటు చేసిన 452 పోలింగ్ బూత్‌లో మెడికవర్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.హరికృష్ణ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్నికల కార్యాలయంలో గురువారం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి దంపతులు, మహిళ కార్పొరేటర్‌తో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలిసి కార్పొరేటర్ ఆవుల పావని యాదవ్, పోరాటలతో కలిసి తమ తమ ఓటును వినియోగించుకున్నారు.





కేపీహెచ్‌బీ : కూకట్‌పల్లిలో తన ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్, స్థానిక కూకట్‌పల్లి జెడ్‌పీహెచ్‌ఎస్‌లో తన ఓటు హక్కును ఎమ్మెల్సీ నవీన్ కుమార్ వినియోగించుకున్నారు.



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి మూసాపేట్ డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ వినియోగించుకున్నారు.

కూకట్‌పల్లి: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా, గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు బూతులలో ఓటింగ్ సరళిని పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును ఉపయోగించుకోవాలని సూచించారు.



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని జగద్గిరిగుట్ట జేఏసీ చైర్మెన్ ,మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు శివరాత్రి యాదగిరి అన్నారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుమ్ నగర్‌లోని చైతన్య విద్యానికేతన్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. సమాజంలో మార్పు రావాలంటే ఓటుహక్కే ప్రధానమన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపల్ శివరాత్రి మంగ యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్లు శివరాత్రి శృతి, విద్య,, శివరాత్రి నిఖిల్, శివరాత్రి సాయితేజలు ఓట్లు వేశారు.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట





కాప్రాలోని విజయ హై స్కూల్‌లో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. నవతెలంగాణ-కాప్రా

సరికొత్తగా ఎంపీపీ స్కూల్ మోడల్ పోలింగ్ స్టేషన్



నవతెలంగాణ-బోడుప్పల్

ఓటర్లను ఆకర్షించేందుకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రభుత్వ ఎంపీపీ స్కూల్, పోలింగ్ బూత్ నెంబర్ 435లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ వినూత్న రీతిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ ఓటర్లకు కొత్త ఆకర్షణగా మారి ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. ప్రజాస్వామ్య పండుగ సందర్భంగా పోలింగ్ కేంద్రాలు ఓటర్ల దష్టిని ఆకర్షించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు బోడుప్పల్ ఎంపీపీ స్కూల్ పోలింగ్ స్టేషన్‌లో రిలాక్స్ ఓటింగ్ అనుభవాన్ని అందించడానికి రంగోలి, రంగు రంగుల బెలూన్‌లు, పువ్వులు మొదలైన వాటితో ప్రవేశ ద్వారలు, పులా తొట్లు, కారిడార్లు ఓటర్ అవగాహన, సందేశాల కట్ అవుట్‌లు, పోస్టర్లు తో అందంగా అలంకరించారు. వీటితోపాటు వినూత్న సెల్ఫీ పాయింట్, మినరల్ వాటర్, నీడతో కూడిన వెయిటింగ్ రూమ్‌లు, కూర్చోవడానికి కుర్చీలు, ప్రథమ చికిత్స పాయింట్, ప్రత్యేక మరుగుదొడ్లు, ర్యాంప్‌లు, వీల్‌చైర్ తోపాటు ఓటర్స్ ఫెసి లిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి సౌకర్య వంతమైన పర్యావరణ అనుకూల మోడల్ పోలింగ్ స్టేషన్‌గా తీర్చిదిద్దారు. చూడ ముచ్చటగా ఉన్న మోడల్ పోలింగ్ స్టేషన్ ఉదయం 7 గంటలకు ఓటర్లను పలకరిం చింది. ప్రవేశ ద్వారం వద్ద యువతులు ఓట ర్లకు గులాబీ పువ్వులను ఇచ్చి స్వాగతం పలి కారు. అవాంతరాలు లేని ఓటింగ్, ఓటు వేసి వచ్చిన తరువాత లాంజ్‌లో కూర్చొని ఓటర్లు రిలాక్స్ ఓటింగ్ అనుభవాన్ని పొందారు. సెల్ఫీ పాయింట్లు ఓటర్లను చాల ఆకర్షించాయి. వీరిలో చాలా మంది తమ ఓటు వేసిన తర్వాత స్వీయ చిత్రాలను, బ్యాక్‌డ్రాప్‌లో అలంకరిం చబడిన మోడల్ పోలింగ్ స్టేషన్ వద్ద స్నేహి తులు, కుటుంబీకుల మధ్య క్లిక్ చేయడం కనిపించింది. వృద్ధులు, వికలాంగులకు సుల భంగా ఓటు వేయడానికి వీలుగా వీల్‌చైర్‌లను అందిస్తూ, తొలిసారిగా ఓటు వేసేవారిలో ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు ఓటర్ల నుండి ప్రసంశలు అందుకున్నారు. ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ జి. వేణుగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ బోడుప్పల్ ఎంపీపీ స్కూల్ పోలింగ్ స్టేషన్ ను కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించి మోడల్ పోలింగ్ స్టేషన్‌గా మార్చాలని మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదేశించిందని, ఓటర్లకు అవ గాహన కల్పించే కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చి బోడుప్పల్ ఎంపీపీ స్కూల్ ను మోడల్ పోలింగ్ స్టేషన్‌గా తీర్చిదిద్దామని తెలిపారు. మోడల్ పోలింగ్ స్టేషన్ అలంకరణ, సౌకర్యాలు, పరిశుభ్రత ప్రజలను ఓటు వేయ డానికి ముందుకు వచ్చేలా ప్రోత్సహించిందని, తమ ఓటు వేయడానికి ఓటర్లను ఆకర్షిం చాయని, ఓటింగ్‌లో ఓటర్లు ఆహ్లాదకరమైన అనుభవం పొందడం విశేషం అని అన్నారు.

కీసర మండలంలో ప్రశాంతంగా పోలింగ్

నవతెలంగాణ-కీసర

కీసర మండలంలోని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలల్లో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాలలో ఉదయం ఓటర్లు తక్కువగా రావడంతో పోలింగ్ మందకొడిగా ప్రారంభం అయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నాగారంలో మంత్రి మల్లారెడ్డి పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అలాగే రాంపల్లిలో పోలింగ్ పోలింగ్ సరళిని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అడిగి తెలుసుకున్నారు.



నాగారంలో ఓటు హక్కును వినియోగించుకున్న నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



నాగారంలో మంత్రి మల్లారెడ్డితో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు



రాంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో తోటకూర వజ్రేష్ యాదవ్



చీర్యాలలో ఓటు హక్కు వినియోగించుకున్న కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు



మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మండల పరిషత్ పాఠశాల తిరుమల నగర్‌లో తల్లీ సుశీలమ్మతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ ఉన్నారు.



కుషాయిగూడలోని ప్రగతి స్కూల్‌లో ఓటు హక్కును వినియోగిం చుకున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. అంబేద్కర్ కల్పించిన గొప్ప అవకాశం ఓటు అని ఆమె అన్నారు.



హౌసింగ్ బోర్డ్ వసుందర డిగ్రీ కాలేజీలో ఓటును వినియోగించుకున్న బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి, కంటోన్మెంట్ నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జ్ గొల్లూరి అంజయ్య-,నాగలక్ష్మి దంపతులు.



కాప్రా గాంధీనగర్‌లోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఓటుహక్కును వినియోగించుకున్న కేసీసీసీ అధ్యక్షులు ఎన్ సంజీవ రెడ్డి కుటుంబ సభ్యులు, రోహిత్ రెడ్డి, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ, కురునెల్లి వెంకట్ , శివరామ కృష్ణ, రాంచందర్ , కృష్ణ , సిద్ధూ , రాజు , భాస్కర్ , నర్సింగ్ రావ్, బల్‌రామ్, సాయి తదితరులు ఓటును వినియోగించుకున్నారు .



డా.ఏ.ఎస్ రావు నగర్ డివిజన్‌లోని టిఎస్ఐఐసీ కాలనీలోని నవజీవన్ స్కూల్ పోలింగ్ బూత్ నెం.99లో ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి డా.ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి .

నవతెలంగాణ-కాప్రా



మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తన ఓటు హక్కును మల్లాపూర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వినియోగించుకున్నారు.

ఇక ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు.



గురజాడ అప్పారావు సంస్మరణ సభ

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు 108వ వర్ధంతి సందర్భంగా కమలానగర్ ఆఫీసులో సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభ సూచికగా మహాకవి గురజాడ అప్పారావు చిత్రపటానికి స్ఫూర్తి గ్రూపు బాధ్యులు రుక్కయ్య , సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. రుక్కయ్య.. గురజాడ అప్పారావు రాసిన దేశభక్తి గీతం నేటికీ సమాజానికి వర్తించే విధంగా ఉందంటూ "దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్" అంటూ పూర్తి గీతాన్ని ఆలపించారు. గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ ఆనాడు ఉన్న చాందసాభావాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి గురజాడ అని చెప్పారు. ఆయన ప్రజల భాషలో సామాన్యులకు అర్థమయ్యే రీతిలో కవితలు నాటికలు, గేయాలు రచించారని.. అంతేకాకుండా సామాజిక రుగ్మతలు ఎదుర్కొని పరిష్కార మార్గాలను చూపించారని చెప్పారు. ఆయన రాసిన రచనలలో కన్యాశుల్కం నాటకం నేటికీ ప్రజల మనసులో చెరగని ముద్ర వేశాయని చెప్పారు. అందులోనూ సామాజిక స్పృహని చూపించారని తెలిపారు. అనేక రచనలతో వాడుక భాషలో తీసుకువచ్చి నిజమైన సాహిత్యానికి పరమార్ధాన్ని బోధించారని చెప్పారు. ప్రసాద్ బాబు , జయరాజు , కోమటి రవి ప్రసంగిం చారు. అనంతరం గురజాడ అప్పారావు చిత్రపటానికి సబికులం దరూ పూలను అర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, కేకే ఉన్నికష్ణ, ఆర్ఎస్ ఆర్ ప్రసాద్, కోమటి రవి, రుక్కయ్య, ఐ సాయప్ప తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టు నేత నర్సింగ్ రావు మరణం తీరని లోటు

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

ముషీరాబాద్ ఈనాడు విలేకరిగా మూడు దశాబ్దాల పాటు అందరివాడుగా ముద్ర పడి, జర్నలిస్టు సంఘం నేతగా హక్కుల కోసం పోరాడిన ఎర్రం నర్సింగ్ రావు మరణం ఎందరికో తీరని లోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు. నీతి నిజాయితీ, నిబద్ధతతో సమాజం శ్రేయస్సు కోసం కలం గళం అంటూ చివరి దాకా పోరాడిన నర్సింగ్ రావు ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. గురువారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన కీర్తి శేషులు ఎర్రం నర్సింగ్ రావు దశదిన కార్యక్రమంలో మామిడి సోమయ్య పాల్గొని నర్సింగ్ రావు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నర్సింగ్ రావు జర్నలిస్టుగా కేవలం వార్తలు అందించడమే కాకుండా సామాజిక సేవకుడిగా, అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వేదికగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్గాల సమస్యలపై పూర్తి అవగాహన కలిగి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేసేవారని చెప్పారు. హైదరాబాద్ జర్నలిస్టు యూనియన్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తదితర సంఘాలలో కీలక బాధ్యతలు నిర్వహించారని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా, నిండు మనసుతో అందరి కోసం ముందుకు సాగేవారని అన్నారు. ఎంతో ధైర్యవంతుడైన నర్సింగ్ రావు ఇలా చనిపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈనాడు యాజమాన్యం నర్సింగ్ రావు కుటుంబాన్ని ఆదుకోవాలని మామిడి సోమయ్య కోరారు. నర్సింగ్ రావు మృతికి ఆయన సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, కార్యదర్శి ఈ. చంద్రశేఖర్, యర్రమిల్లి రామారావు, ముషీరాబాద్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నాయకులు బొల్లం శ్రీనివాస్, ఎం. నర్సయ్య వీరారెడ్డి, కనకరాజు తదితరులు పాల్గొని నర్సింగ్ రావు కు నివాళులు అర్పించారు.

8

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

శుక్రవారం | డిసెంబర్ 01, 2023 | www.navatelangana.com

మేడ్చల్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల వ్యాప్తంగా గురువారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. మేడ్చల్ రూరల్,మేడ్చల్,గుడ్లపొచంపల్లి మున్సిపాలిటీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురు కాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు.సాయంత్రం 5గంటలు దాటిన తర్వాత కూడా క్యు లైన్ లో ఉన్నవారికి అధికారులు ఓటు వేసే అవకాశం ఇచ్చారు .మేడ్చల్,గుడ్లపొచంపల్లిలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ పర్యటించి పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సరళిని పరిశీలించారు.

జంట కార్పొరేషన్ల పరిధిలో శాంతియుతంగా పోలింగ్

- బోడుప్పల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న వజ్రేష్ యాదవ్
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మల్లారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బోడుప్పల్, పీర్జాదీగూడ కార్పొరేషన్ల పరిధిలో గురువారం జరిగిన ఎన్నికలలో ప్రజలు శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం జంట కార్పొరేషన్ల పరిధిలో 132 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ లో 72938 ఓటర్లకు గాను 43351 (59.46 శాతం) మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పీర్జాదీగూడ కార్పొరేషన్‌లో 54262 మంది ఓటర్లకు గాను 31878 (59.02 శాతం) మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్..

బోడుప్పల్, పీర్జాదీగూడ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని చోట్ల మాత్రం చెదురుమదురు ఘటనలు చోటు చేసుకున్నాయి.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి ఎలాంటి అనుమతులు లేకుండానే పోలింగ్ కేంద్రాలలో పర్యటించి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినట్టు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు అయినా సరే ప్రితి రెడ్డి పదే పదే అదే తీరును ప్రదర్శించడంతో పాటు బోడుప్పల్ కార్పొరేషన్ కు చెందిన ఉదయ్ నగర్ కాలనీ వాసులపై నోరు పారేసుకున్నారు పల్లవి స్కూల్ వద్ద ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు వచ్చిన సందర్భంలో కాలనీ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు గతంలో ఐదు లక్షల రూపాయలు ఇచ్చాను.. మీరు మాకు ఓట్లు వెయ్యడం లేదంటా మీ సంగతి చూస్తానంటూ హెచ్చరికలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. అయితే కాలనీ వాసులు తిరగబడడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలను వాదించారు.

పల్లవి స్కూల్ లో ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పల్లవి మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రెష్



యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చాలా చైతన్యవంతులని మార్పును స్పష్టంగా కోరుకుంటున్నారని తెలిపారు.

మా వెంటే ప్రజలు... మల్లారెడ్డి

అభివృద్ధి చేసిన తమవైపే ప్రజలు ఉన్నారని బీఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి అన్నారు. జంట కార్పొరేషన్ల పరిధిలో



పోలింగ్ సరళిని పరిశీలించిన ఆయన మాటా ్డుతూ జంట కార్పొరేషన్ల పరిధిలో ప్రజలు పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి చేసే వారికే ఈ సారి ప్రజలు ఓట్లు వేస్తారనే ఆశభావం వ్యక్తం చేశారు.

మీడియాపై పోలీసుల కస్సు బుస్సు..

ఎన్నికలలో విధులలో భాగంగా మీడియాపై మేడిపల్లి పోలీసులు కొన్ని చోట్ల అతిగా ప్రవర్తించారు. కవరేజి కోసం ఎన్నికల కమిషన్ అందచేసిన పాసులు సైతం చెల్ల వంటూ కానిస్టేబుల్స్,పోలీసు అధికారులు పలు చోట్ల మీడియా ప్రతినిధులను అడ్డుకున్నారు. తమ వద్ద ఎన్నికల కమిషనర్ ఇచ్చిన అనుమతి పాసులు ఉన్నాయని మీడియా కవరేజి కోసం వచ్చామని ఎంత చెప్పినా పోలీసులు అర్థం చేసుకోపోగా తమ ఆఫీసర్లు చెప్పాలంటూ అతిగా ప్రవర్తించడంతో మీడియా ప్రతినిధులు అసహనానికి గురయ్యారు.దీనిపై మేడిపల్లి సీఐని ఫోన్ లో వివరణ అడగ్గా ఏమో వారికి తెలియదని సమాధానం చెప్పడం కోసమెరుపు.

పోలింగ్ స్లిప్పులు పంపిణీలో యంత్రాంగం విఫలం

బోడుప్పల్, పీర్జాదీగూడ కార్పొరేషన్ల పరిధిలో ఉన్న 132 పోలింగ్ కేంద్రాల సమాచారంతో పాటు ఎవరి ఓటు ఎక్కడ ఉందో తెలియచేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని అధికారులు పదే పదే చెప్పినా వాస్తవంలో మాత్రం విఫలం అయ్యారు. భర్తది ఒక చోటా భార్యది మరో చోటా ఇలా పోలింగ్ కేంద్రాలు కేటాయింపు జరగడం, ఒకే చోట నాలుగు కేంద్రాలు ఏర్పాటు చెయ్యటంతో రద్దీ ఎక్కువై ఓటర్లు వెను తిరగడం జరిగింది.

సిబ్బందికి పురుగుల బువ్వ.....

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఓల్డ్ విలేజ్ ఎలక్షన్ విధులను నిర్వహిస్తున్న సిబ్బం దికి పురుగులు కలసిన అన్నం రావడంతో గమనించకుండా తిన్న సిబ్బందిలో అంగన్వాడీ టీచర్ తీవ్రమైన వాంతులతో అస్వస్థతకు గురైంది.ఇది గమనించిన తోటి సిబ్బంది ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం కుమార్ విచారణకు ఆదేశించారు.

హైదరాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్ జిల్లాలో 15నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి చదురు ముదురు సంఘటనలు జరగకుండా ఓటర్లు పూర్తిగా సహకరించారని ఎన్నికల విధుల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్టు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేసిన మీడియా మిత్రులకు, పోలీస్, జీహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది, పోలింగ్ లో పాల్గొన్న పోలింగ్ అధికారులు, సిబ్బందికి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలు గెలవాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రజాస్వామ్యంలో ప్రజలు గెలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. అలాగే ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధన బలంతో ప్రజలను



కొనలేరని, ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని అన్నారు. మేడ్చల్‌లో ప్రజాస్వామ్యమే గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, రవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మూఢుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్న జర్నలిస్టు సింగం పవన్ కుమార్, యువ నాయకులు క్యాతం మధుకృష్ణ, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, వార్డు సభ్యులు ఎల్లగౌని బాలేష్,బిమరి రాజేష్
నవతెలంగాణ-శామీర్ పేట



ప్రశాంతంగా పోలింగ్

నవతెలంగాణ-శామీర్ పేట

మేడ్చల్ నియోజకవర్గంలోని తుంకుంట మున్సిపాలిటీ, శామీర్ పేట, మూఢుచింతలపల్లి మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు బారులు తీరారు. మరి కొన్ని ప్రాంతాల్లో కొంత మందకొడిగా సాగింది. పోలింగ్ మరో గంటన్నర తరువాత అంటే 5గంటలకు ముగుస్తుందనగా యువకులు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అయితే మొత్తానికి పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది.

సింగాయిపల్లిలో ఓటేసిన మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు



మేడ్చల్ నియోజకవర్గం తుంకుంట మున్సిపాలిటీ సింగాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో 150వ పోలింగ్ స్టేషన్‌లో తన ఓటుహక్కును తుంకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు వినియోగించుకున్నారు.

అలియబాద్‌లో కంఠం కృష్ణారెడ్డి దంపతులు..



శామీర్ పేట మండలంలోని అలియబాద్ ప్రభుత్వ పాఠశాలలో 122వ పోలింగ్ బూతులో తమ ఓటుహక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి ఆయన సతీమణి శ్వేతా రెడ్డి.

ఉప్పల్‌లో ప్రశాంతంగా పోలింగ్

నవతెలంగాణ-ఉప్పల్



ఉప్పల్ లో గురువారం ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉప్పల్ నియోజక వర్గంలో మొత్తం 5,29,416 ఓటర్లు ఉండగా 2,44,590 ఓట్లు పోలైనట్టు, ఉప్పల్‌లో మొత్తం 51.35 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా చిల్కానగర్‌లో ఓటు హక్కును కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ వినియోగించుకున్నారు.



కార్తీక మాసోత్సవంలో భాగంగా కమలానగర్ సహస్ర లింగేశ్వర ఆలయంలో గురువారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. స్కూళ్లకు కార్యాలయాలకు సెలవు రోజు కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి, ఆలయ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, ప్రధాన అర్చకులు సురేష్ శర్మ వేద మంత్రోచ్చారణలో కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దిలీప్ శర్మ, శంకరయ్య స్వామి, రామాచార్యుల ఆలయ సిబ్బంది సురేంద్ర, మాజీ చైర్మెన్ జ్ఞానేశ్వర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా



మూఢుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నాక ఉత్సాహంగా బయటకు వచ్చి ఇంకు రాసిన చూపుడు వేలును చూపుతున్న యువకులు.
నవతెలంగాణ-శామీర్ పేట

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శుక్రవారం | డిసెంబర్ 01, 2023 | www.navatelangana.com

బాలాదిత్య నటన ప్రశంసనీయం



నవతెలంగాణ-కల్చరల్

తెలుగు చిత్ర రంగంలో బాల నటునిగా ప్రవేశించి తనదైన శైలిలో రాణిస్తున్న బలాదిత్య నటన ప్రశంసనీయం అని ప్రముఖులు కొనియాడారు.శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా దీక్షితులు కళా వేదిక పై కళా నిలయం ప్రముఖ సాంస్కృతిక సంస్థ నిర్వహణలో బాలాదిత్య కు నటసామ్రాట్ అక్కినేని ప్రతిభా పురస్కార ప్రదానం జరిగింది. ముఖ్య అతిథిగా శత చిత్ర సినీ నిర్మాత రామ సత్యనారాయణ పాల్గొని బాలాదిత్య ను సత్కరించి మాట్లాడారు. వాచకంలో అభినయం లో పరిణత కల బాలాదిత్య కు మంచి అవకాశాలు రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు అధ్యక్షత వహించిన వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు మాట్లాడుతూ బాలా దిత్య కుటుంబం అంతా కళాకారులు అన్నారు. కళా నిలయం సంస్థ రాష్ట్రం లో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తింపు పొందిందన్నారు. కాంగ్రెస్ నాయకుడు షేక్ పర్వేజ్,నిర్మాత మాగంటి ప్రసాద్, సామాజిక వేత్త బద్రీనాథ్,కాకుమాను జ్యోతి తదితరులు పాల్గొన్నారు. సురేందర్ స్వాగతం పలికిన సభకు కార్యదర్శి పుష్పలీల వందన సమర్పణ చేశారు



మాదాపూర్ లోని వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కాలేజీ పోలింగ్ స్టేషన్ లో తన సతీమణి తో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



ఓటు హక్కును వినియోగించుకున్న జీహెచ్ఎంసీ సీపీఆర్వో సెక్షన్ సిబ్బంది.



మానవత్వం చాటుకున్న రాచకొండ పోలీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పలు కేంద్రాలలో ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులు, వికలాంగులతోపాటు పోలింగ్ కేంద్రాలకు వచ్చినా ఓటు వేయలేని పరిస్థితిలో ఉన్న వారికి ఎన్నికల విధుల్లో ఉన్న రాచకొండ పోలీసులు సహాయం చేశారు. ఎన్నికలు సక్రమంగా జరగడానికి విధులు నిర్వర్తించడంతోపాటు ఓటు వేయడానికి వచ్చి ఇబ్బంది పడుతున్న ప్రజలకు సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారని పలువులు రాచకొండ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు.



కోఠిలోని ఉమెన్స్‌కాలేజీలో ఓటువేసేందుకు వీల్ చైర్‌పై వస్తున్న మహిళ

ఓటు మనందరి బాధ్యత



కుత్బుల్లాపూర్‌లో కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్న జీహెచ్ఎంసీ ఎలక్షన్ అదనపు కమిషనర్ శంకరయ్య



ధూళపల్లి జెడ్‌పీహెచ్ హైస్కూల్‌లో కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ మహారాష్ట్ర ఇన్‌చార్జ్ కల్వకుంట్ల వంశీధర్‌రావు.

కదలని నగర ఓటరు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గం	2023 (5గంటల వరకు)	2018
ఖైరతాబాద్	45.5	53.74
జూబ్లీహిల్స్	44.2	45.59
ముషీరాబాద్	40.24	52.82
అంబర్‌పేట	40.69	55.66
సనత్ నగర్	45.1	52.18
సికింద్రాబాద్	45.01	55.38
కంటోన్మెంట్	47.14	49.78
నాంపల్లి	32.4	45.46
మలక్‌పేట	36.9	42.36
గోషామహల్	45.79	58.72
యాకుత్‌పురా	27.87	42,62
చాంద్రాయణగుట్ట	39	47.07
బహదూర్‌పురా	39.11	50.38
కార్వాన్	40.49	52.32
చార్మినార్	34.02	50.32





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
శుక్రవారం | డిసెంబర్ 01, 2023 | www.navatelangana.com

యాకుత్‌పురాలో బందోబస్తు నడుమ పోలింగ్



నవతెలంగాణ- సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లోపలికి పంపిస్తున్నారు. రిగ్గింగ్ జరిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడ కూడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తున్నామని పేర్కొన్నారు.

ఓటేసిన పలువురు నాయకులు



నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, కవిత డివిజన్ పరిధిలోని డీపీఎస్ స్కూల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ సంతోష్ నగర్



మలక్‌పేట్ నియోజకవర్గంలో గురువారం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంరెడ్డి సురేందర్ రెడ్డి తన సతీమణి తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు సైతం తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటేసిన ఏఎఫ్ఎస్ అధికారి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డిఅన్నారం డివిజన్‌లో ఐఎఫ్ఎస్ అధికారి బద్దుల సింధు యాదవ్ తమ తల్లి దండ్రులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ఓటేసిన హెూం మంత్రి మహమ్మద్ అలీ, ఎమ్మెల్యే అభ్యర్థి అజిత్ రెడ్డి



నవతెలంగాణ- సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గం ఘాట్ చదర్ ఘాట్ అజాంపూర డివిజన్ పరిధిలోని కిడ్జి పాఠశాలలో ఎమ్మెల్యే అభ్యర్థి అజిత్ రెడ్డి, పార్టీ నేతలతో పాటు రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ అలీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటేసిన సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు.

ఓటేసిన పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రటరీ గోవింద్ సాగర్



నవతెలంగాణ- సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్, మాదన్నపేట్, ఐఎస్ సదన్ డివిజన్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్ సతీమణితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.

ఓటేసిన మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి



నవతెలంగాణ - ఎల్బీనగర్

మలక్ పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం డివిజన్‌లోని అభ్యుదయనగర్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి



మహేశ్వరం నియోజకవర్గం, రామకృష్ణపురం డివిజన్ పరిధిలో ఓటు హక్కును వినియోగించుకున్న టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి కుటుంబం.

నవతెలంగాణ - మీర్ పేట్



మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి తనయుడు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, కార్పొరేటర్ ముద్దా పవన్ కుమార్, బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కె. శిశుపాల్ రెడ్డి నాయకులు.



నవతెలంగాణ - చైతన్యపురి

బీజేపీ జాతీయ నాయకులు పేరాల శేఖర్ రావు తన అమూల్యమైన ఓటును ఆర్కే పురం డివిజన్ ఎన్టీఆర్ నగర్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు.

ఓటు హక్కును వినియోగించుకున్న కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ- సంతోష్‌నగర్

కాంగ్రెస్ నాయకులు ఎల్బీనగర్ ప్రచార కమిటీ కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్, జంగయ్య గౌడ్, అనసూయ గౌడ్, రంజిత్, కార్తీక్ ముదిరాజ్, దీపక్ ముదిరాజ్, రాహుల్, హరీష్, సాయి కిరణ్‌లు గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటేసిన జర్నలిస్టుల బృందం..

నవతెలంగాణ- సంతోష్ నగర్

రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జర్నలిస్టుల బృందం తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి సమాచారం చేరే విధంగా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేయాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ పిలుపునిచ్చారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యామల శోభ వెంకటయ్య, జయశ్రీ సాయికిరణ్, అశ్విని నరేందర్ రెడ్డి, ప్రద్వేద్ రెడ్డి, హ్రిధన్ రెడ్డి, కళావతి, తెలంగాణ రాష్ట్ర పద్మ సింగ్ జర్నలిస్ట్, రామావత్ ధాన్ రాజ్, రామావత్ నవదీప్, పి.చరణ్ తేజ్ పాల్గొన్నారు.



గో గీత లఘు చిత్రం షూటింగ్ ఆరంభం



నవతెలంగాణ-కల్చరల్

లక్ష్మణ రేఖ చిత్రం ద్వారా పేరు పొందిన నిట్టల గోపాల కృష్ణ తన స్వీయ దర్శకత్వం లోగో గీత లఘు చిత్రం షూటింగ్ ఆరంభం చిక్కడపల్లి లోని కృష్ణ మందిరంలో జరిగింది. నేటి తరాలకు గోవు పవిత్రత ప్రాధాన్యత తెలిపే విధంగా చిత్ర కథ ఉంటుందనీ లక్ష్మీ కుబేర ప్రొడక్షన్స్ నిర్మాణం లో చిత్రం నిర్మిత మవుతుందని గోపాల కృష్ణ తెలిపారు. నిర్మాత రాధా కృష్ణ మాట్లాడుతూ గోపాల కృష్ణ ఉత్తమ అభిరుచి వున్న దర్శకుడు అని అభినందించారు. తిరుమల గ్రూపు అధినేత చంద్ర శేఖర్, ఆచార్య గౌరీ శంకర్, సంగీత దర్శకుడు సాలూరి వసూ రావు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో ప్రశాంతంగా పోలింగ్

- 40% దాటని పోలింగ్
- ప్రజల్లో రాని మార్పు ఇండ్ల నుంచి కదలని వైనం
- గెలుపుపై అభ్యర్థుల్లో ఎవరికి వారే ధీమా




నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది గతంతో పోల్చుకుంటే తగ్గిన పోలింగ్ పర్సంటేజ్ 40% దాటని వైనం ఆసక్తి చూపని ప్రజలు అభ్యర్థుల గెలుపు పై ప్రభావం చూపే అవకాశం ఉంది ముఖ్యంగా నియోజక వర్గంలో కొంతమంది ప్రజలు ఎన్నికలను పూర్తిగా బహిష్కరించారు. కొన్నిచోట్ల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఠా గోపాల్ కు ఓటింగ్ శాతం ఎక్కువగా ఉండగా మరికొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ వైపు ప్రజలు ఉన్నారని నిపుణుల సర్వేలో తేలింది. బిజెపి అభ్యర్థి అయినటువంటి పూసరాజు ఎన్నికల్లో ప్రభావం చూపకపోవచ్చు సిపిఐ (ఎం) అభ్యర్థి దశరథకు కార్మికులు బడుగు బల హీన వర్గాలు అండగా ఉన్నారని మరో మారు ఈ ఎన్నికల ద్వారా తేలనుంది, ఇతర పార్టీలు ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ ఇవ్వలేకపోయారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య మొత్తం ఓటర్లు 301788 కాగా, అందులో పురుషులు 155108 మంది కాగా మహిళా ఓటర్లు 146607 మంది, ఇతరులు 13 మంది ఉన్నారు. సీనియర్ సిటిజన్లు 6,780 మంది కాగా 18-20 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లు 4568 మంది, దివ్యాంగులు 1659 మంది ఉన్నారు. గతంలో 274 పోలింగ్ స్టేషన్లు ఉండగా వాటి సంఖ్య289కి పెరిగింది. అంటే 15 పోలింగ్ స్టేషన్లు పెరిగాయి. పోలింగ్ స్టేషన్లు పెరిగినా కానీ ఓటింగ్ శాతం పెరగలేదు గత ఎన్నికలు 2018లో ఓటింగ్ శాతం 51 గా నమోదు కాగా ఈసారి కేవలం 40 శాతం పోలింగ్ జరగడంతో మెజారిటీపై అభ్యర్థులు ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి కొన్నిచోట్ల ఓటర్లు భారీ క్యూ లైన్ లో వేచి చూడాల్సిన పరిస్థితి మరికొన్నిచోట్ల ఓటర్లు లేక ఎన్నికల అధికారులు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పూర్తిస్థాయి ఎన్నికల ఫలితాలపై ఎన్నికల ఫలితాలు విడుదల అయ్యే వరకు ప్రజలు తీవ్ర ఉత్కంఠలో ఎదురు చూస్తున్నారు. ఏ పార్టీ అభ్యర్థి గెలిచిన ఈ ఎన్నికలో గెలుపు వారికి కీలకంగా మారనుంది.



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం దోమలగూడ కవాడిగూడ పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమని, ప్రతిఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా జేటీసీ తెలిపారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) బంజారాహిల్స్‌లోని పోలింగ్ కేంద్రంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఓటు హక్కును వినియోగించుకున్న అంబర్‌పేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కిరణ్ కుమార్, పరశురాము, సత్య నారాయణ ఎడెల్లి, ఎడెల్లి భాను ప్రకాష్, ఓ.వెంకటేష్ చౌదరి తదితర నాయకులు

నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రశాంతంగా పోలింగ్



నవతెలంగాణ-మెహిదీపట్నం

కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల అసెంబ్లీ ఎన్నికలలో కొన్ని చెదురు ముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ప్రొద్దున ఏడు గంటలకు మొదలైన పోలింగ్ తొలత మందకొడిగా సాగి తర్వాత పుంజుకుంది. కార్వాన్‌లో ఓటింగ్ 40.49%గా నమోదు కాగా, నాంపల్లి నియోజకవర్గంలో 32. 40% పోలింగ్ నమోదైయింది. కాంగ్రెస్, ఎంఐఎంల మధ్యన తీవ్ర పోటీ నెలకొన్న నాంపల్లి నియోజకవర్గంలో ఓటర్లు ఓటు వేయడం పట్ల అంతగా ఆసక్తి చూపలేదు.

పాతబస్తీలో ప్రశాంతంగా ఎన్నికలు

- యాకుతపూర ఎంబీటీ, ఎంఐఎం మధ్య ఘర్షణ.
- కిషన్ బాగ్ కార్పొరేటర్ అరెస్ట్..





నవతెలంగాణ-ధూల్‌పేట్

రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు పాతబస్తీలో చెదురు ముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. చార్మినార్, బహదూర్ పుర, చాంద్రాయణ గుట్ట, యాకుతపూర నియోజకవర్గాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు తక్కువ మోతాదులో ప్రారంభమైన పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి. సాయంత్రం వరకు చార్మినార్ 34.2 శాతం, బహదూర్‌పూర 46శాతం, చాంద్రాయణ గుట్ట 40శాతం, యాకుతపూర 29.04శాతం పోలింగ్ జరిగింది. యాకుతపూరలో ఎంబీటీ అభ్యర్థి, ఎంఐఎం కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఎంఐఎం నాయకులు పోలింగ్ స్లీప్‌లపై పతాంగి గుర్తు పెట్టి ఓటర్లకు పంచుతుండటంతో ఎంబీటీ అభ్యర్థి అడ్డుకున్నాడు. అలా చేయకూడదని చెప్పడంతో ఎంబీటీ అభ్యర్థి పై ఎంఐఎం యాషెర్ వ్యక్తి ఘర్షకు దిగారు. దీంతో పోలీసులు రంగం లోకి బాధితులను అదుపులోకి తీసుకున్నారు. కిషన్ బాగ్ కార్పొరేటర్ హుస్సైని పాషా పోలింగ్ ఎలాంటి ఎన్నికల పాస్, అనుమతి లేకుండా పోలింగ్ బూత్ లోనికి చోర పడ్డాడు. దీంతో ఘర్షణ చోటుచేసుకుంది. వెంటనే బహదూర్‌పూర పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఆయా నియోజక వర్గాలలో ప్రశాంతంగా ముగిశాయి.

నిర్మానుష్యంగా పాతబస్తీ..

ఎన్నికల నేపథ్యంలో వ్యాపార సముదాయాలు, సందర్శన ప్రాంతాలు మూసివేయడంతో పాతబస్తీ నిర్మానుషంగా మారింది. చార్మినార్ పరిసర ప్రాంతాలు కర్ఫ్యూ వాతావరణంలో తలపించింది.

ప్రయాణికులతో కిక్కిరిసిన ఏంజీబీఎస్..

ఎన్నికల నేపథ్యంలో ఏంజీబీఎస్ బస్ స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. తమ ఓటు వేసేందుకు ఓటర్లు వారి సొంత ఉళ్లాకి వెళ్లేందుకు గత రాత్రి నుండి ప్రయాణాలు చేస్తున్నారు. దీంతో జిల్లాలకు వెళ్లే బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఫుట్ బోర్డ్ ప్రాయనంతో ప్రయాణించారు. రైళ్ల సహా ప్రయాణికులతో కిక్కిరిసి పోయింది. దీంతో ప్రయాణికుల ప్రయాసం వర్ణనాతీతం. తిరుగు ప్రయాణంలో అదే పరిస్తితి కావడంతో ప్రయాణికులు ప్రయాణం సాగించారు.

ఎల్బీనగర్‌లో త్రిముఖ పోటీ..





నవతెలంగాణ- ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల్లో ప్రధానంగా మూడు పార్టీల మధ్య పోటీ కొనసాగింది. ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య త్రిముఖ పోటీ జరిగింది. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నికల అధికారులు 570 పోలింగ్ స్టేషన్స్, 235 ప్రాంతాలలో ఎన్నికల బూతులను ఏర్పాట్లను చేశారు. పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు తప్ప అంత ప్రశాంతంగా జరిగింది. ఎల్బీనగర్‌లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం 9 గంటల వరకు 5.6% పోలింగ్ శాతం జరిగింది. ఉదయం 11 గంటల వరకు 11. 18 శాతం, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 24.05 శాతం జరిగింది. ఉదయం పోలింగ్ మందకొడిగా ప్రారంభమై 10 గంటల తర్వాత పోలింగ్ బూతులకు మెల్లగా వచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 5 లక్షల 66 వేల ఎనిమిది వందల ఓటర్స్ ఉన్నారు. పురుషులు 2లక్షలా 96 వేలు, మహిళలు రెండు లక్షల 70 వేల 697 మంది, వికలాంగుల 8385 మంది ఓటర్లు ఉన్నాయి. 18 నుంచి 19 వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 8వేల 856 ఓటర్లు ఉన్నారు. గ్రామాల్లో ఓట్లు ఉండడంతో అనేకమంది తమ ఓటు హక్కు వినియోగించడం కోసం గ్రామాలకు తరలివెళ్లారు. ఎల్బీనగర్ రోడ్లన్నీ ట్రాఫిక్ రద్దీ లేకుండా ప్రశాంతంగా కనిపించాయి. గ్రామాలకు ఓట్లు వేయడానికి వెళ్లడంతో విజయవాడ జాతీయ రహదారి పూర్తిగా వాహనాలతో నిండిపోయింది. పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు ఉదయం నుండి పోలింగ్ జరుగుతున్న తీరు పరిశీలించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్, బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి వివిధ పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లి.. పోలింగ్ జరుగుతున్న తీరు పరిశీలించారు.

ఓటును వినియోగించుకున్న పలువురు



నవతెలంగాణ - సంతోష్‌నగర్

యాకుత్‌పురా నియోజకవర్గం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కోసం ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ - హస్తినాపురం



ఓటు హక్కును వినియోగించుకున్న హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బాణోతు సుజాతా నాయక్..

నవతెలంగాణ - చైతన్యపురి



చైతన్యపురి డివిజన్ గౌతమ్ మోడల్ స్కూల్లో బూత్ నంబర్ 56 లో 95 సంవత్సరాల వయస్సు గల వృద్ధురాలు దుగ్గ గౌరమ్మా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యువతకు ఆమె ఆదర్శంగా నిలిచారు.

నవతెలంగాణ - తుర్కయంజాల్



తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తర్వాత గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్



మలక్ పేట్ ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కార్పొరేటర్ ఎండి సైఫుద్దీన్ షఫీ, ఇతర ప్రజాప్రతినిధులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్



యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి కుటుంబ సభ్యులతో, భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కుటుంబ సభ్యులతో ఇతర ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గంలో కుటుంబ



సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిలుక నర్సింహారెడ్డి. నీతి, నిజాయితీ , నిబద్ధత గల నాయకున్ని ఎన్నుకోవడం ప్రతి వ్యక్తి ప్రాథమిక కర్తవ్యంగా భావించాలన్నారు.



మీర్‌పేట్‌లో ప్రశాంతంగా పోలింగ్

నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన ప్రజలు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ జరిగింది. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 91684 ఓటర్లు ఉన్నారు. మొత్తం పోలింగ్ కేంద్రాలు 84 ఏర్పాటు చేశారు. మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలో 50శాతం ఓట్లు నమోదైంది. మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లెలగూడలోని చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో, మీర్ పేట్ సిర్లహిల్స్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు.

వైభవంగా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



నవతెలంగాణ - చైతన్యపురి

శ్రీ హంపి వీరుపక్ష విద్యారణ్య మహా సంస్థానం వారి ఆధ్వర్యంలో సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో వెంకటేశ్వర కాలనీలోని వేంకటేశ్వర దేవాలయ 39వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించారు. హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ సమక్షంలో, వేద పండితులు కృష్ణమాచార్యులు, వంశీధర చార్యులు, రామకృష్ణ చార్యులు, శ్యామ్ సుందర్‌ల వేదోచ్చారణాల మధ్య కన్నుల పండువగా జరిగిన స్వామి వారి కళ్యాణాన్ని చూడడానికి ఉదయం నుండే భక్తులు ఆలయానికి చేరుకోవడంతో ప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది. గోవింద నామంతో మారుమోగింది. అనంతరం భక్తులు అన్నప్రసాద వితరణలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోరుపోలు భాస్కర్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు గండు ధనరెడ్డి, ఆలయ కమిటీ కోశాధికారి పి.వి.రమణ, సభ్యులు వేణుబాబు, సుబ్బారావు, మురళికొండిన్య, శ్రీనివాస్ రావు, బోగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పాత బస్తీలో హై అలర్ట్..

నవతెలంగాణ- సంతోషనగర్

పాతబస్తీలో పోలింగ్ స్టేషన్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుతంగా జరిగేలా సౌత్ జోన్ డీసీపీ సాయి చైతన్య చర్యలు చేపట్టారు. ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగుస్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల సమీపంలో 200 మీటర్ల దూరంలో ఎవరు ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు. గుమిగూడిన జనాల్ని చెదరగొడుతున్నారు. ఓటు హక్కు వినియోగించుకునే వారు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో పోలింగ్ 63.94 శాతం

గురువారం సాయంత్రం 5 గంటల వరకు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గురువారం సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్రంలో 63.94 శాతం



నమోదయింది. అత్యధికంగా మెదక్ జిల్లాలో 80.28 శాతం, అత్యల్పంగా హైదరాబాద్‌లో 39.97 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఉన్నవారిని ఓటు వేసేందుకు అధికారులు అనుమతించారు. దీంతో పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. అందువల్ల పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశమున్నది.

జిల్లాల వారీగా ...పోలింగ్ శాతం ఇలా..

ఆదిలాబాద్ - 73.58 శాతం	భద్రాద్రి - 66.37
హనుమకొండ - 62.46	హైదరాబాద్ - 39.97
జగిత్యాల -74.87	జనగామ - 80.23
భూపాలపల్లి - 76.10	గద్వాల - 73.60
కామారెడ్డి - 71.00	కరీంనగర్ - 69.22
ఖమ్మం - 73.77	కుమురం భీం - 71.63
మహబూబాబాద్ - 77.50	మహబూబ్ నగర్ - 73.70
మంచిర్యాల - 70.71	మెదక్ - 80.28
మేడ్చల్ మల్కాజిగిరి - 49.25	ములుగు - 75.02
నాగర్ కర్నూల్ - 70.83	నల్లగొండ -75.72
నారాయణపేట - 67.70	నిర్మల్ - 71.47
నిజామాబాద్ - 68.30	పెద్దపల్లి 69.83
రాజన్న సిరిసిల్ల - 71.87	రంగారెడ్డి - 53.03
సంగారెడ్డి 73.83	సిద్ధిపేట - 77.19
సూర్యాపేట - 74.88	వికారాబాద్ - 69.79
వనపర్తి - 72.60	వరంగల్ - 73.04
యాదాద్రి భువనగిరి -78.31 శాతం	

ఇండస్ యాప్‌స్టోర్‌కు కొత్త ఊపు

నవతెలంగాణ-హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు గేమింగ్ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చే రీతిలో ప్రముఖ గేమ్ డెవలపర్లను ఆన్ బోర్డింగ్ చేస్తున్నామని పూర్తిగా భారతదేశంలోనే నిర్మితమైన ఆండ్రాయిడ్ ఆధారిత మొబైల్ యాప్ స్టోర్ అయిన ఇండస్ యాప్‌స్టోర్ ప్రకటించింది. వినూత్నమైన చర్యగా Dream11, Nazara Technologies, A23, MPL, Junglee Rummy, Taj Rummy, Rummy Passion, RummyCulture, RummyTime and CardBaazi ఇండస్ యాప్‌స్టోర్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి.

ఈ భాగస్వామ్యం లక్షలాది మంది వినియోగదారులకు గేమింగ్ అనుభవాన్ని మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకురాగలమనే నమ్మకాన్నిదృఢంగా కలుగజేస్తుంది. ఇది వైవిధ్య భరితంగా, కొత్తదనానికి కట్టుబడాలనే ఇండస్ యాప్‌స్టోర్ నిబద్ధతకు అనుగుణంగా అనేక రకాల నాణ్యమైన గేమ్‌లను అందిస్తుంది. ఇన్-యాప్ పేమెంట్లపై 15-30% అనే అధిక స్థాయిలో ఇతర యాప్ స్టోర్‌లు కమిషన్లను వసూలు చేస్తుండగా, దానికి పూర్తి భిన్నంగా ఎలాంటి కమిషన్ తీసుకోకపోవడమనే ముఖ్యమైన అంశం డెవలర్లకు సహాయం చేయాలనే ఇండస్ యాప్‌స్టోర్ చిత్తశుద్ధిని చాటుతోంది.

భారత సాయుధ దళంతో చేతులు కలిపిన స్కిల్ ఇండియా

నవతెలంగాణ-హైదరాబాద్ : స్కిల్ ఇండియా మిషన్ ప్రయత్నాలను ప్రోత్సహించే దిశగా మరియు సూపర్ యాన్యుయేటింగ్ ఆర్మ్‌డ్ సర్వీస్ సిబ్బంది ఉపాధిని పెంపొందించే దిశగా గణనీయమైన ఎత్తుగడలో భాగంగా, నైపుణ్యాభివృద్ధి ఆంత్రప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ పరిధిలోని తెలంగాణ ప్రాంతీయ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ ద్వారా డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్, మాజీ సైనికుల సంక్షేమ శాఖ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఏరోస్పేస్ అండ్ ఏవి యేషన్, క్యాపిటల్ గూడ్స్, ఆటోమోటివ్ వంటి రంగాలపై దృష్టి సారించే సమగ్ర పునరావాస శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేయడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈ భాగస్వామ్యం కింద, ఈ కార్యక్రమం రిటైర్ అవుతున్న సర్వీస్ సిబ్బందిని పౌర జీవితంలో, ప్రత్యేకించి అధి క డిమాండ్ ఉన్న రంగాలలో తిరిగి ఉపాధి పొందడాన్ని సులభతరం చేస్తుంది. వికలాంగ సైనికులు, వితంతు వులు వారిపై ఆధారపడిన వారితో సహా సాయుధ సేవా సిబ్బందికి విభిన్న నైపుణ్యాలను అందించ డానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది.

నిర్మాణ కార్మికుల భద్రతే ముఖ్యం

ఉత్తరాఖండ్ టన్నెల్ ప్రమాదంపై విచారణ జరపాలి

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ప్రధాని, సీఎంలకు సీడబ్ల్యూఎఫ్ఐ లేఖ

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో టన్నెల్ కూలిపోయిన ప్రమాదం నుంచి 41 మంది కార్మికులు సురక్షితంగా బయటపడటంపై సిఐటియు, కనస్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిడబ్ల్యూఎఫ్ఐ) హర్షం వ్యక్తం చేశాయి. ప్రమాద ఘటనలో భద్రతా ఉల్లంఘనలను ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి ధామికి సిడబ్ల్యూఎఫ్ఐ లేఖ రాసింది. ఈ ప్రమాదంపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, ప్రమాదానికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. అవసరమైన భద్రతా చర్యలు తీసుకోకుండా ఎలాంటి నిర్మాణ పనులను అనుమతించవద్దని పేర్కొంది. తమ డిమాండ్లపై డిసెంబర్, జనవరిల్లో దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని సిడబ్ల్యూఎఫ్ఐ నిర్ణయించింది. ఈ ప్రచారంలో భాగంగా సిడబ్ల్యూఎఫ్ఐ అన్ని అనుబంధ సంఘాలు కూడా శుక్రవారం ప్రధాని, ముఖ్యమంత్రికి లేఖలు పంపనున్నాయి.

కార్మికులను రక్షించడంలో ర్యాట్ మైనర్ల చిత్తశుద్ధిని సిఐటియు, సిడబ్ల్యూఎఫ్ఐ అభినందించాయి. టన్నెల్ ప్రమాద ఘటన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారులు సరైన రక్షిత చర్యలు తీసుకోవడంలో వైఫల్యంపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతుందని పేర్కొన్నాయి.

అధికారుల, నిర్మాణ సంస్థల నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్న ప్రమాదాల జాబితాలో ఈ టన్నెల్ కూలిపోయిన ప్రమాదం ఒకటని తెలిపాయి. ప్రభుత్వ మౌలిక సదుపాయాల నిర్వహణను ప్రైవేట్ కార్పొరేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల కలిగే వినాశకరమైన పరిణామాలను ఈ ప్రమాదం మరోసారి బహిర్గతం చేసిందని పేర్కొన్నాయి.

నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ నిర్మిస్తున్న కొన్ని ప్రాజెక్టుల్లో ఇటీవల ప్రమాదాలు చోటుచేసుకోవడంతో ఆ సంస్థపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినా, ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించాయి.

దీనిని బట్టి అదానీ గ్రూప్ మాదిరిగానే నవయుగ కూడా మోడీ ప్రభుత్వానికి అభిమాన సంస్థగా మారిందని అర్థమవుతోందని తెలిపింది. ఈ మేరకు సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

నష్టపరిహార నిధి ప్రారంభం !

తొలి రోజునే ఆమోదించిన కాప్ 28 సదస్సు



దుబాయ్ : గ్లోబల్ వార్మింగ్ కారణంగా సంభవిస్తున్న ప్రకృతి విపత్తులతో తీవ్ర నష్టాలను, కష్టాలను ఎదుర్కొంటున్న పేద దేశాలు ఎన్నాళ్ళగానో డిమాండ్ చేస్తున్న 'నష్టపరిహార నిధి'ని ఇక్కడ జరుగుతున్న కాప్ 28 సదస్సు లాంఛనప్రాయంగా ప్రారంభించింది.

"ఈనాడు మనం చరిత్రను సృష్టించాం." అని యుఎఇ కాప్ 28 అధ్యక్షుడు సుల్తాన్ అల్ జబర్ ప్రతినిధులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ నిధికి తమ దేశం 100మిలియన్ల డాలర్లను అందచేస్తుందని ప్రకటించారు. జర్మనీ కూడా వంద మిలియన్ల డాలర్లను ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ అంశంపై ఏళ్ళ తరబడి వెనుకడుగు వేస్తూ వచ్చిన సంపన్న దేశాలు గతేడాది ఈజిప్ట్‌లో జరిగిన కాప్27 సదస్సులో చారిత్రాత్మకమైన ఒప్పందాన్ని కుదుర్చుకుని నిధికి మద్దతిచ్చారు.

గురువారం సదస్సు ప్రారంభమైన వెంటనే, నిధి రూపురేఖలు, అనుసరించాల్సిన పద్ధతులు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. తాత్కాలికంగా ఈ మొత్తాన్ని ప్రపంచ బ్యాంక్‌లో వుంచాలని నిర్ణయించారు. "ఇది యావత్ ప్రపంచానికి, మన కృషికి సానుకూలమైన సంకేతాలను పంపిస్తోంది.' అని జబర్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు జరిగిన కాప్ సదస్సులో మొదటి రోజు సమావేశాల్లోనే ఇంత వేగంగా నిర్ణయాన్ని ఆమోదించడం ఇదే మొదటిసారని అన్నారు.

ఇదొక విశిష్టతను సంతరించుకుందని అన్నారు. మనం, కాప్ 28 సదస్సు అవసరమైన చర్యలు తీసుకోగలదనడానికి ఇదే నిదర్శనమని అన్నారు.

వర్ధమాన దేశాలకు ఆర్థిక, సాంకేతిక తోడ్పాటు అందాలి : ప్రధాని మోడీ

వాతావరణ మార్పులపై కార్యాచరణ, సుస్థిర అభివృద్ధిపై తీసుకోవాల్సిన పలు నిర్దిష్టమైన చర్యలు న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్‌లో వున్నాయని, ఈ అంశాలపై కాప్ 28లో ఏకాభిప్రాయం కోసం ఎదురుచూస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. కాప్ 28 సదస్సులో పాల్గొనేందుకు ఆయన దుబాయ్‌కు బయలుదేరే ముందు మాట్లాడారు. పారిస్ ఒప్పందం పరిధిలో జరిగిన పురోగతిని సమీక్షించే అవకాశం ఈ సదస్సు కల్పిస్తుందని అన్నారు. వాతావరణ మార్పులపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు మార్గనిర్దేశనం చేస్తుందన్నారు.

భారత్ ఏర్పాటు చేసిన గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో సమానత్వం, వాతావరణ న్యాయం, ఉమ్మడి బాధ్యతలు వంటి సూత్రాల ప్రాతిపదికన కార్యాచరణను రూపొందించాల్సిన అవసరం గురించి వర్ధమాన, పేద దేశాలు నొక్కి చెప్పాయని మోడీ పేర్కొన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు వర్ధమాన దేశాలు చేసే కృషికి తగిన తోడ్పాటు అందడం ముఖ్యమని, ఆర్థిక వనరులను కల్పించడం, సాంకేతికత బదిలీ వంటి అంశాల్లో చేయూతనివ్వాల్సి వుందన్నారు.

నాగార్జునసాగర్ 'రాజకీయం'

మార్గదర్శకాలకు విరుద్ధంగా కృష్ణాజలాల తరలింపు

- గేట్ల ఆక్రమణ
- చప్పుడులేని తెలంగాణ సర్కారు
- నోరుమెదపని కేంద్రం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నాగార్జునసాగర్‌లోని కృష్ణాజలాలను మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ సర్కారు తరలించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారీగా పోలీసులను మోహరించి బలప్రయోగం చేయడం చర్చనీయాంశమవుతున్నది. ఇంత జరుగుతున్నా ఇటు తెలంగాణ ప్రభుత్వం స్పందించలేదు. సాగునీటి శాఖ నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నది. అటు కేంద్రం సైతం అలాగే ఉంది. 1969లో ఇచ్చిన జీవో 69 ప్రకారం ఒక ఒప్పందం జరిగింది. దాని ప్రకారం నాగార్జునసాగర్‌లోని కృష్ణాజలాలను తెలుగురాష్ట్రాలు వాడుకోవాలి. కానీ ప్రస్తుతం అందుకు భిన్నంగా ఏపీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించడం సరికాదని సాగునీటిరంగ నిపుణులు చెబుతున్నారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్వహణ అధికారాలు తెలంగాణ ప్రభుత్వానివే. అయితే రెండేండ్ల క్రితం కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) తెలుగు రాష్ట్రాల్లోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను కృష్ణా నదీజలాల యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)కి అప్పగించాలని ఆదేశించింది. తాగునీటి పేర వ్యవసాయభూములకు నీటిని తరలించేందుకు ఏపీ సర్కారు ప్రయత్నించిందనేది ప్రధాన అరోపణ. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరించిందనేది ఇంకో విమర్శ. డ్యాం గేట్లను ఆక్రమించేందుకు ఏపీ సర్కారు పోలీసులతో దాడి చేయడానికి ముందస్తు ఏర్పాట్లు చేసుకుంది. తెలంగాణ అధికారులు డ్యామ్‌పై విద్యుత్ సరఫరాను నిలిపిస్తే, ఏపీ వైపు ఉన్న ప్రాంతంలో కరెంటు అందుబాటులో ఉంది. అంటే అప్పటికే విద్యుత్ సరఫరా ఆగిపోతే సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడం వెనుక పెద్ద కుట్రే ఉందనే విమర్శలు ఉన్నాయి. హెచ్‌టీ లైన్ల ద్వారా అక్కడ కరెంటు సరఫరా జరుగుతున్నది. ముందస్తు ప్లాన్ ప్రకారమే ఈ వ్యవహారం నడిచిందని అంటున్నారు. ఈ ఘటన జరిగి దాదాపు ఒక రోజు గడుస్తున్నా ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచిగానీ, సాగునీటి శాఖ ఉన్నతాధికారులు గాని స్పందించలేదు. ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆదేశాలు ఇవ్వలేదు. అలాగే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీడబ్ల్యూసీ, ఎన్‌డీఎస్‌ఏ గానీ స్పందించలేదు. నిజానికి ఈ సంవత్సరంలో వర్షాలు సరిగ్గా రాకపోవడంతో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లోకి నీరు రాలేదు. 510 అడుగులపైన నీరుంటేనే వాడుకోవడానికి ఉంటుంది. ఇందులో 130 అడుగులు డెడ్‌స్టోరేజీ. వీటిని వాడుకోవడానికి వీలుకాదు.

కేవలం తాగునీట కోసం పరిస్థితులను బట్టి కేఆర్ఎంబీ అనుమతితో మాత్రమే తీసుకోవాలి. . సున్నితమైన విషయాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు వాడుకోవడం ఎంతమాత్రం సహించరాదనే మాటలు వినిపిస్తున్నాయి. భారీగా పోలీసులను మోహరించి గురువారం 2000 క్యూసెక్కుల నీటిని ఏపీ ప్రభుత్వం తరలించిందని అంటున్నారు. ఇలా ఆరు రోజులపాటు నీళ్లు వదిలితే, ఒక్క టీఎంసీని వాడుకున్నట్టు అవుతుందని చెబుతున్నారు. ఇప్పటికే 11 గేట్లను ఆక్రమించడం. 13వ గేటు కూడా మా పరిధిలోకి వస్తుందనడం మార్గదర్శకాలను ఉల్లంఘించడమే అవుతుందని సమాచారం. గతంలో తెలంగాణ కూడా తాగునీటి అవసరాల కోసం సాగర్ నుంచి తీసుకుంది. కానీ, కేఆర్ఎంబీ అనుమతితోనే. ఈ తరహా ఘటనే 2015, ఫిబ్రవరి 13న చోటుచేసుకున్న సంగతి అందరికి తెలిసిందే. ఈ విషయమై సాగునీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్‌ను, నాగార్జునసాగర్ సీఈ అజయ్‌కుమార్‌ను ఫోన్లో వివరణ కోరే ప్రయత్నం చేయగా, అందుబాటులో లేరు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు

3వ తేదీ వరకు మూడంచెల భద్రత

- పోలింగ్‌ను ప్రశాంతంగా ముగించినందుకు పోలీసులకు డీజీపీ అభినందనలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో అసెంబ్లీ పోలింగ్ పర్వం ముగియటంతో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 35,655 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ పర్వం గురువారం సాయంత్రం వరకు ముగియటంతో సీల్ వేసిన ఈవీఎంలను ముందు నిర్ణయించిన ఆయా జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లలోని స్ట్రాంగ్‌రూమ్‌లకు సాయుధ ఎస్కార్ట్‌తో పోలీసు అధికారులు తరలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల పాటు కేంద్ర బలగాలతో కూడిన సెక్యూరిటీని అధికారులు ఏర్పాటు చేశారు.

ఆ ప్రాంతంలో చీమ చిటుక్కుమన్నా పసిగట్టేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు అనుసంధానం చేశారు. ఈ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కూడా ఓట్ల లెక్కింపు జరిగే డిసెంబర్ 3వ తేదీ వరకు మూడంచెల భద్రతా వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.

పోలీసు కమిషనర్లు, ఎస్పీలతో డీజీపీ సమీక్ష

స్ట్రాంగ్ రూమ్‌ల పరిధులలో 24 గంటల పాటు పోలీసు గస్తీని కూడా ఏర్పాటు చేసి పోలీసున్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఈ వ్యవస్థను రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మొదలుకొని అన్ని జిల్లాల హెడ్‌క్వార్టర్స్‌లలో ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తును రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, నగర పోలీసు కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో రాత్రి సమీక్షించారు. కౌంటింగ్ తేదీ వరకు ఈవీఎంల భద్రతకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ప్రతిరోజు ప్రత్యేక టీంలతో కన్నేసి ఉంచాలని ఆయన ఆదేశించారు. 49 కౌంటింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించేంత వరకు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

'ఇదే స్ఫూర్తిని ప్రదర్శించండి'

రాష్ట్రంలో పోలింగ్ ప్రక్రియ చెదురుమొదురు ఘటనలు తప్ప ప్రశాంతంగా ముగిసేలా చేయటంలో పోలీసు అధికారులు, సిబ్బంది చేసిన కృషి ఎనలేనిదని ఆయన అభినందించారు. ముఖ్యంగా, ఒక్కచోట కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం, ఒక్క సెంటర్ వద్ద కూడా రీపోలింగ్ జరిగే అవసరం రాకుండా చూశారని అన్నారు. చివరకు కౌంటింగ్ జరిగే 3వ తేదీ వరకు కూడా ఈ స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన అధికారులను కోరారు.

ఇతర రాష్ట్రాల హోంగార్డులు వెనక్కి

పోలింగ్ ముగియటంతో ఇతర రాష్ట్రాల నుంచి రప్పించిన దాదాపు 23వేల మంది హోంగార్డులను రాష్ట్రం నుంచి వెనక్కి పంపించారు. అలాగే, బందోబస్తు కోసం వచ్చిన 374 కంపెనీల కేంద్ర సాయుధ బలగాలలో దాదాపు వంద వరకు తమ హెడ్‌క్వార్టర్స్‌కు తరలి వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో నువ్వానేనా అన్నట్టుగా జరిగిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియటంతో పోలీసు ఉన్నతాధికారులు సైతం ఊపిరి పీల్చుకున్నారు.

డబ్బుల పంపిణీ... నిబంధనల ఉల్లంఘనలు

కమ్యూనిస్టులు మినహా.. అన్ని పార్టీలది అదే దారి

- పలు చోట్ల బాహాబాహికి దిగిన కార్యకర్తలు
- ప్రహసనంగా మారిన ఎన్నికలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సందర్భంగా విచ్చల విడిగా డబ్బుల పంపిణీ జరగ్గా, యధేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘలను చోటు చేసుకున్నాయి. అధికార బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్, బీజేపీ వరకు అన్ని పార్టీల నేతలు అదే దారి పట్టారు. బీఆర్ఎస్ డబ్బు పంచుతుందంటూ పలు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ ఆరోపణలు చేయగా, కొన్ని చోట్ల ఇరు పార్టీల కార్యకర్తలు బాహాబాహికి దిగారు. నేతల తీరుతో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఘట్టం ప్రహసనంగా మారింది.

గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ ఉత్కంఠగా మారింది. సానుకూల ఓటింగ్ కోసం చివరి వరకు అన్ని పార్టీలు సర్వశక్తులు ఒడ్డాయి. అభ్యర్థులు మొదలుకుని నాయకులు, కార్యకర్తల వరకు పలు చోట్ల అత్యుత్సాహం ప్రదర్శించడంతో పాటు యధేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘించారు. పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీల కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఓటింగ్‌లో పాల్గొన్న తర్వాత పోలింగ్ బూత్ వద్ద టీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరింది. కాంగ్రెస్ ఫిర్యాదుతో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదైంది. నిర్మల్ అభ్యర్థి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఎల్లపల్లిలో ఓటేసేందుకు గులాబి కండువాతో పోలింగ్ బూత్‌లోకి వెళ్లారు. దాంతో ఆయనపై నిర్మల్ రూరల్ పీఎస్‌లో కేసు నమోదైంది. పటాన్ చెరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ సతీమణి సుధ నలుగురు కార్యకర్తలను వెంటబెట్టుకొని పోలింగ్ బూతులోకి వెళ్లి హల్ చల్ చేసింది. బీఆర్ఎస్, బీఎస్పీ కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదర గొట్టారు. ఉమ్మడి నల్లోండ జిల్లాలోని ఆలేరు నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గొంగడి సునిత భర్త మహేందర్ రెడ్డి ఓటేసేందుకు కారుతో పాటు పోలింగ్ బూతులోకి వెళ్లడానికి చేసిన ప్రయత్నం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.. కాంగ్రెస్ కార్యకర్తలు మహేందర్ రెడ్డి కారుపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. పోలీసులు ఇరు వర్గాలకు నచ్చ చెప్పడంతో గొడవ సద్దు మణిగింది. రాష్ట్ర వ్యాప్తంగా విచ్చల విడిగా డబ్బులు, మద్యం తీవ్రమైన ప్రభావాన్ని చూపాయి. కొన్ని చోట్ల డబ్బుల కోసం మహిళలు ఆందోళనకు దిగారు.

ముషీరాబాద్ నియోజక వర్గంలో డబ్బుల కోసం మహిళా సంఘాల నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. గ్రూపు లీడర్లు సభ్యుల పేరున అభ్యర్థుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు తెచ్చుకుని తమకు ఇవ్వలేదని నిరసన చేపట్టారు.. ఇల్లందు నియోజక వర్గంలో మహిళలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్పొరేటర్లు తమకు డబ్బులు ఇవ్వకుండా సొంతానికి వాడుకున్నారని పలు ప్రాంతాలకు చెందిన మహిళలు నిరసన చేపట్టడంతో కొద్ది సేపు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాగజ్ నగర్‌లో బీఎస్పీ నాయకులపై బీఆర్ఎస్ నేతలు దాడులకు పాల్పడ్డారని ఆందోళనకు దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి చెదర గొట్టారు. జనగామ పట్టణంలోని 244 బూత్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో పోలింగ్ బూత్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు బాహాబాహికి దిగారు. పోలీసుల రంగ ప్రవేశంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఖానాపూర్‌లో పోలింగ్ బూత్ వద్ద బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. పోలీసులు లాఠీఛార్జ్ చేసారు.. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ తలెత్తింది. పలువురు కాంగ్రెస్ కార్యకర్తలకు గాయాలు కాగా.. పోలీసులు నిరసనకారులను చెదరగొట్టారు.

బిజినెస్

జీడీపీ 7.6 శాతం పెరుగుదల

- తయారీ, నిర్మాణ రంగాల మద్దతు
- సెప్టెంబర్ త్రైమాసికం గణాంకాల వెల్లడి



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో భారత స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 7.6 శాతం పెరిగింది. ఆర్‌బిఐ వేసిన 6.5 శాతం అంచనా కంటే ఎక్కువ. తయారీ, నిర్మాణ రంగాలు మెరుగైన ప్రగతిని కనబర్చాయని కేంద్ర గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఒ) గురువారం వెల్లడించిన రిపోర్టులో పేర్కొంది. గతేడాది ఇదే త్రైమాసికంలో 6.2 శాతం వృద్ధి చోటు చేసుకోగా.. గడిచిన ఏప్రిల్ - జూన్ త్రైమాసికంలో 7.8 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. దీంతో పోల్చితే స్వల్పంగా తగ్గినట్లయ్యింది. 2011-12 స్థిర ధరల ప్రకారం.. గడిచిన క్యూ2లో స్థూల దేశీయోత్పత్తి రూ.41.74 లక్షల కోట్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.38.78 లక్షల కోట్లుగా ఉంది.

సెప్టెంబర్ త్రైమాసికంలో భారత జిడిపి 6.5 శాతం చోటు చేసుకోవచ్చని అక్టోబర్‌లో జరిగిన మానిటరీ పాలసీలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అంచనా వేశారు. ఏడాదికేడాదితో పోల్చితే తయారీ రంగం 13.9 శాతం వృద్ధిని కనబర్చింది. ఇంతక్రితం త్రైమాసికంలో రంగం 4.7 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఇదే సమయంలో 7.9 శాతం పెరుగదల చూపిన నిర్మాణ రంగం.. గడిచిన క్యూ2లో 13.2 శాతం వృద్ధిని సాధించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో వాస్తవ జిడిపి 7.7 శాతం వృద్ధితో రూ.82.11 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. గతేడాది ఇదే కాలంలో రూ.76.22 లక్షల కోట్ల వాస్తవ జిడిపి నమోదయ్యింది.

టాటా టెక్ బంఫర్ లిస్టింగ్

140 శాతం ప్రీమియంతో ప్రవేశం



ముంబయి : టాటా గ్రూపు నుంచి దాదాపు 19 ఏళ్ళ తర్వాత లిస్టింగ్‌కు వచ్చిన టాటా టెక్నాలజీస్ లిస్టింగ్ తొలి రోజే అదరగొట్టింది. గురువారం ఉదయం 140 శాతం ప్రీమియంతో స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించింది. తుదకు 165 శాతం లాభంతో రూ.1,325 వద్ద ముగిసింది. టాటా టెక్నాలజీ ఇష్యూ ధర రూ.500గా నిర్ణయించింది. లిస్టింగ్‌కు వచ్చిన తొలి రోజే రూ.1,200 వద్ద ప్రారంభమయ్యింది. దీంతో ఒక్కో షేరుపై లిస్టింగ్‌లోనే ఇన్వెస్టర్లకు రూ.700 రాబడిని ఇచ్చింది. ఇష్యూలో షేర్లు దక్కిన వారు 30 షేర్లు కలిగిన ఒక్కో లాట్‌పై రూ.21వేల లాభాన్ని పొందారు. ఒక్క లాట్ కోసం రూ.15వేలు పెట్టుబడి పెట్టారు. దీంతో లిస్టింగ్ రోజున అత్యధిక రాబడులు ఇచ్చిన సంస్థల జాబితాలో ఏడో స్థానంలో నిలిచింది. ఈ ఇష్యూలో ద్వారా రూ.3042.5 కోట్లు సమీకరించాలని ఆ కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. కాగా రూ.1.5 లక్షల కోట్ల విలువ చేసే బిడ్డింగ్‌లు రావడం విశేషం. టాటా మోటార్స్‌కు చెందిన టాటా టెక్నాలజీస్ ఇంజినీరింగ్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ డిజిటల్ సర్వీసెస్ సంస్థ, జాగ్వార్ ల్యాండ్‌రోవర్ సహా టాటా గ్రూప్‌లోని పలు సంస్థలకు ఇది ప్రధానంగా సేవలందిస్తోంది. ఈ ఐపిఒలో భాగంగా టాటా మోటార్స్ 11.4 శాతం వాటాకు సమానమైన షేర్లను విక్రయించింది.

యుపిఐ చెల్లింపుల్లోకి ఓలా

బెంగళూరు : ప్రముఖ క్యాబ్ అగ్రిగేటర్ ఓలా కొత్తగా యుపిఐ చెల్లింపుల్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. తమ వినియోగదారులు ఇకపై ఓలా యాప్‌లోనే డిజిటల్ చెల్లింపులు చేయవచ్చని ఓలా సహ వ్యవస్థాపకుడు భవీష్ అగర్వాల్ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. యాప్‌లో యుపిఐ పేమెంట్స్ ఫీచర్‌ని ఆ సంస్థ జత చేసింది. దీంతో యాప్ ద్వారానే క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి నగదు చెల్లించవచ్చని ఓలా పేర్కొంది. ఈ ఫీచర్ మొదట బెంగళూరులో అందుబాటులో తీసుకురానున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది ముగిసే నాటికి దేశ వ్యాప్తంగా అన్ని నగరాలకు విస్తరించనున్నట్లు వెల్లడించింది.

టొయమ్ స్పోర్ట్స్‌కు రూ.1.92 కోట్ల రెవెన్యూ

హైదరాబాద్ : స్పోర్ట్స్ ప్రమోషన్, మేనేజ్‌మెంట్ సంస్థ టోయమ్ స్పోర్ట్స్ 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.1.92 కోట్ల నికర ఆదాయాన్ని ఆర్జించినట్లు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.8.4 లక్షల రెవెన్యూతో పోల్చితే 2195.71 శాతం వృద్ధిని సాధించినట్లు తెలిపింది. క్రితం జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.1.40 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. గడిచిన క్యూ2లో కంపెనీ నికర లాభాలు రూ.1.39 కోట్లకు చేరాయి.. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.8.88 కోట్ల నికర నష్టాలు చవి చూసింది. ఈ సంస్థ రూ.50 కోట్ల నిధుల సమీకరణ చేయనున్నట్లు ఇటీవల ఆ సంస్థ ప్రకటించింది.

సాధారణ బాల్య ఇన్ఫెక్షన్లకు యాంటీబయాటిక్స్ ఇకపై ప్రభావవంతంగా ఉండవు

నవతెలంగాణ-హైదరాబాద్ : ఆసియా-పసిఫిక్‌లోని పిల్లలు మరియు శిశువులకు చికిత్స చేయడానికి సాధారణంగా ఉపయోగించే యాంటీబయాటిక్స్‌కు బాక్టీరియా ఎక్కువ నిరోధకతను కలిగి ఉంది. పెరుగుతున్న యాంటీబయాటిక్ నిరోధకత కారణంగా, పిల్లలు మరియు శిశువులలో సాధారణ అంటువ్యాధుల చికిత్సకు ఉపయోగించే మందులు ప్రపంచంలోని పెద్ద ప్రాంతాలలో ప్రభావవంతంగా లేవు. పిల్లల్లో న్యుమోనియా, సెప్సిస్ (బ్లడ్ స్ట్రీమ్ ఇన్ఫెక్షన్) మరియు మెనింజైటిస్ వంటి ఇన్ఫెక్షన్ల చికిత్సలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సిఫార్సు చేసిన అనేక యాంటీబయాటిక్స్ 50 శాతం కంటే తక్కువ ప్రభావవంతంగా ఉన్నాయని సిడ్నీ విశ్వవిద్యాలయం నేతృత్వంలోని ఒక అధ్యయనం కనుగొంది. యాంటీబయాటిక్ వాడకంపై ప్రపంచ మార్గదర్శకాలు పాతవి మరియు వాటిని భర్తీ చేయాల్సిన అవసరం ఉందని ఈ ఫలితాలు చూపిస్తున్నాయి.

యూజర్లకు అవగాహన కల్పించేందుకు చెక్ ది ఫ్యాక్ట్ ప్రచారాన్ని ప్రారంభించిన వాట్సప్

నవతెలంగాణ-హైదరాబాద్ : సేఫ్టీ ఫీచర్స్‌పై యూజర్లకు అవగాహన కల్పించేందుకు, అలాగే వాట్సప్ వేదిక ద్వారా తప్పుడు సమాచార వ్యాప్తిని నిరోధించి, ప్రజలకు మెసేజింగ్ అనుభూతి నియంత్రించుకొని సాధికారత కలిగి ఉండేందుకు ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించేందుకు చెక్ ది ఫ్యాక్ట్స్ అనే భద్రతా ప్రచారాన్ని వాట్సప్ ప్రారంభించింది. వాట్సప్‌లో అంతర్నిర్మిత ప్రోడక్ట్ ఫీచర్స్, బ్లాక్ అండ్ రిపోర్టు వంటి సేఫ్టీ టూల్స్, అలాగే తప్పుడు సమాచారాన్ని యూజర్లు గుర్తించి వాటి వ్యాప్తిని నిరోధించేందుకు ఫార్వార్డ్ లేబుల్స్, తప్పుడుగా, సందేహాస్పదంగా,అనిపించే సమాచారాన్ని వాట్సాప్ ఛానెల్స్‌లోని ఫ్యాక్ట్ చెకింగ్ సంస్థల ద్వారా ధృవీకరించుకునేందుకు నెల రోజుల పాటు నిర్వహించే ఈ ప్రచారం దోహదపడనుంది.